జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 332 విశాఖపట్నం | ఆదివారం 30 జులై 2023 | 8 పేజీలు | వెల : 5.00

**కావలెను**

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

**పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి**

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్టీ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.



# వర్షాలు తగ్గుముఖం..

## రెండు రోజుల్లో గోదావరికి తగ్గనున్న వరద

అమరావతి, : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బలహీనపడి దక్షిణ ఒడిశా దానికి ఆనుకొని ఉన్న ఉత్తర కోస్తాంధ్రలో కేంద్రీకృతమై ఉందని దీని ప్రభావంతో రాష్ట్రంలో భారీ వర్షాలు తగ్గుముఖం పట్టినట్లేనని వాతావరణశాఖ పేర్కొంది. రానున్న రెండు రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని గంటకు 30 నుంచి 40 కిమీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు సూచించారు.గోదావరి వరద ఉధృతి ధవళేశ్వరం వద్ద శనివారం కూడా పెరిగి ఆదివారం నుంచి తగ్గుముఖం పట్టే అవకాశం ఉన్నట్లు విపత్తుల సంస్థ ఎండి డా.బిఆర్ అంబేద్కర్ తెలిపారు. శుక్రవారం రాత్రి 9 గంటలకు భద్రాచలం వద్ద మూడవ ప్రమాద హెచ్చరిక జారీ చేసారని నీటిమట్టం 53 అడుగులు ఉందన్నారు. ధవళేశ్వరం బ్యారేజి వద్ద ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 13 లక్షల క్యూసెక్కులు ఉందని రెండవ ప్రమాద హెచ్చరిక కొనసాగుతుందని తెలిపారు. సహాయక చర్యల్లో 4ఎన్డీఆర్ఎఫ్, 4 ఎస్డీఆర్ఎఫ్ బృందాలు ఉన్నాయన్నారు. కృష్ణా వరద ప్రవాహం సాయంత్రం 6 గంటల నాటికి ప్రకాశం బ్యారేజి వద్ద ఇన్ ఫ్లో 2.58, ఔట్ ఫ్లో 2.68 లక్షల క్యూసెక్కులు ఉందన్నారు. కృష్ణా, గోదావరి వరద ప్రభావిత జిల్లాల యంత్రాంగానికి ఇప్పటికే సూచనలు జారీచేశామని తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. పూర్తిస్థాయిలో వరద తగ్గే వరకు నదీ పరివాహక ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కృష్ణా లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వరదల పట్ల అత్యవసర సహాయం కోసం 24 గంటలు అందుబాటులో ఉండే స్టేట్ కంట్రోల్ రూమ్ నెంబర్లు 1070, 1800 425 0101 సంప్రదించాలన్నారు.

# మణిపూర్‌కు ప్రతిపక్ష కూటమి 'ఇండియా'



ఇంఫాల్ : ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంట్ ఇన్‌క్లూజివ్ అలయన్స్ (ఇండియా) కూటమికి చెందిన ప్రతినిధుల బృందం శనివారం మణిపూర్‌కు బయలుదేరారు. ఢిల్లీ నుండి ఓ వాణిజ్య విమానంలో ఎంపిలు ఈశాన్య రాష్ట్రానికి బయలుదేరినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. మణిపూర్‌లోని పలు సహాయక శిబిరాలను సందర్శించి, బాధిత ప్రజలతో చర్చించాలని నిర్ణయించుకున్నట్లు లోక్‌సభలో కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌదరి తెలిపారు " రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను అంచనా వేయడమే మా ప్రయత్నం. మా పర్యటనలో రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి ఆటంకాలు సృష్టించదని ఆశిస్తున్నాము " అని చౌదరి అన్నారు. మణిపూర్‌లో సాధారణ స్థితిని పునరుద్ధరించడానికి, శాంతిని నెలకొల్పడానికి మరియు రాష్ట్ర ప్రజల బాధలను పరిష్కరించడానికి ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర గవర్నర్ అనుసూయా ఉకేని కూడా కలుస్తామని అన్నారు. పర్యటనకు ముందు మణిపూర్‌లో జరిగిన హింసాకాండపై సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి నేతృత్వంలోని విచారణ జరిపించాలని లోక్‌సభలో కాంగ్రెస్ ఉప నేత గౌరవ్ గొగోయ్ పిలుపునిచ్చారు.

# చట్ట సభల్లో బి'సి' బిల్లు చర్చకు వచ్చేనా?

(వివరాలు 4లో..)

# పీఎస్ఎల్‌వీ సీ56 ప్రయోగానికి కౌంట్‌డౌన్ మొదలు..



శ్రీహరికోట: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో కీలక ప్రయోగానికి ఏర్పాట్లు పూర్తిచేసింది. **(మిగతా 2లో..)**

**ఉచిత విద్య**

INTER పాసైన వారు GNM / STAFF NURSE COURSE (3 సం.లు) విజయవాడలో Nurse Training Institute నందు చదువు కొనవచ్చును.

B.Sc.(N) Seat రాలేదని విచారించకండి. GNM పాసైన తరువాత P.B.B.Sc. (N) (2 సం.లు) చదవవచ్చును.

GNM చదువుటకు హాస్టల్ ఫీజు నెలకు Rs.1,000/- మాత్రమే

Contact: 98481 29500, 9848967551, 0866-2430171



## ఏ కే ఫౌండేషన్,విద్యాధన్ ఆధ్వర్యంలో ఎల్ఈఏపీ కార్యక్రమం



గుర్రంపోడు:ప్రజాపాలన ప్రతినిధి: ఏకే ఫౌండేషన్, విద్యాధన్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం అనుముల ఎస్సీ గురుకుల పాఠశాల విద్యార్థులకు నల్లగొండలోని గంధం వారి గూడెం గురుకుల పాఠశాలలో (లెర్న్ ఎంపవర్ అచీవ్ ప్రొడ్యూస్) కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యాధన్ సంస్థ ప్రతినిధులు విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్,సెల్ఫ్ డెవలప్మెంట్,టీం బిల్డింగ్,స్టేజ్ ప్రజెంటేషన్ మొదలైన కార్యక్రమాలను విద్యార్థులచే చేయించారు.ఈ కార్యక్రమంలో ఏ కే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్,విద్యాధన్ సంస్థ ప్రతినిధులు ఈదర లక్ష్మీప్రసన్న, బూర్ల హరిత,ప్రదీప్,జయచంద్ర, పాఠశాల ప్రిన్సిపాల్ రవికుమార్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీరామ్, ఉపసర్పంచ్ తుమ్మరగోటి రమేష్, ఏకే ఫౌండేషన్ సభ్యులు,పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

### మదనపల్లె మార్కెట్‌లో టమాటా రికార్డు మోత.. కిలో రూ.196

మదనపల్లె :ప్రజాపాలన ప్రతినిధి: అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె మార్కెట్‌లో టమాటా ధర రికార్డు మోత మోగింది. శనివారం కిలో నాణ్యమైన టమాటా రూ.196 పలికింది. అత్యల్పంగా కిలో రూ.140 ధరను నమోదు చేసింది..దీంతో వినియోగదారుల్లో గుబులు మొదలైంది.మదనపల్లె మార్కెట్‌కు శనివారం కేవలం 253 టన్నుల సరకు మాత్రమే వచ్చింది. బయట ప్రాంతాల్లో దిగుబడి లేకపోవడం, మదనపల్లె ప్రాంతంలో సీజన్ చివరి దశ కావడం వంటి కారణాలతో ధరలు రికార్డు స్థాయిలో నమోదు అవుతున్నాయని వ్యాపారులు, అధికారులు చెబుతున్నారు. మదనపల్లె మార్కెట్‌లో మొదటి రకం కిలో టమాటా రూ. 160 – రూ. 196, రెండవ రకం రూ.120 – రూ.156 వరకు పలికింది. 25 కేజీల బుట్ట ధర రూ.4500 – రూ 4900తో వ్యాపారులు కొనుగోలు చేశారు..

# విజయవాడ స్నేహ కార్యాలయం నందు వాలంటీర్ల శిక్షణ కార్యక్రమం

### ముగిసిన మాస్టర్ కీ ఛానల్ రిపోర్టర్ల ఒకరోజు శిక్షణా కార్యక్రమం...

### దిశానిర్దేశం చేసిన ఏపీ మీడియా ఇన్ఛార్జి జి శ్రీనివాసరావు,నమ్మి అప్పారావు...

విజయవాడ (ప్రజాపాలన ప్రతినిధి): బహుజన రాజ్యాధికారం లక్ష్యంగా ఏర్పాటైన బహుజన ఛానల్ మాస్టర్ కీ రిపోర్టర్ల ఒకరోజు శిక్షణా కార్యక్రమం విజయవాడ లో ముగిసింది.ఏపీలోని స్టాఫ్ రిపోర్టర్, స్టాఫ్ కెమెరామెన్ రిపోర్టర్లకు ఈ ఒకరోజు శిక్షణా కార్యక్రమం విజయవాడలో,మాస్టర్ కి టీవీ కార్యాలయం నందు నిర్వహించబడినది.ఈ సందర్బంగా ఏపీ మీడియా ఇన్ఛార్జి జి శ్రీనివాసరావు





మాట్లాడుతూ తమ తమ పరిధిలోని మండలాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న మండల పరిషత్ అధ్యక్షులను, వార్డు కౌన్సిలర్లను, కార్పోరేటర్లను కలిసి వారు పదవిలో ఉన్న సమయంలో వారు చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు మరియు, రాష్ట్ర ప్రభుత్వం నుండి పొందిన సహకారం ,భవిష్యత్తులో మండల అభివృద్ధికి చేసే కార్యక్రమాల వివరాలను మూడు నిమిషాలలో ఉండే విధంగా వీడియోలు తీసి చానల్ కి పంపి, సదరు బైట్స్ ప్రసారం అనంతరం లింకుల ద్వారా గ్రూపుల్లో ప్రసారం చేసి ,సదరు అంశాలపై ప్రతిపక్ష నాయకుల అభిప్రాయాలు వారి స్పందన కూడా తీసుకొని తిరిగి చానల్ కు పంపే విధంగా చేయాలని ,ప్రధానంగా పాలక పక్షం ,ప్రతిపక్షం నాయకులను స్వచ్ఛంద నాయకులను కలిసి బైట్స్ తీసుకొని పంపాలని రిపోర్టర్ లను ఆయన కోరారు.పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి స్టేట్ కోఆర్డినేటర్ నమ్మి అప్పారావు మాట్లాడుతూ మీడియా ద్వారా బహుజనుల సమస్యలను పరిష్కరించడమే కాకుండా వ్యక్తిగతంగా కూడా గౌరవం సంపాదించుకోవచ్చు అని దీనికి ప్రతి ఒక్కరు అంకితభావంతో పనిచేసే జర్నలిస్టుల స్థానాన్ని పదిలం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మాస్టర్ కి టీవీ లోగోలను గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా పాలన ఏపీ ఇన్చార్జి అప్పాజీ ,కిరణ్, రాష్ట్రంలోని మాస్టర్ కి టీవీ స్టాఫ్ రిపోర్టర్ లు ,స్టాఫ్ కెమెరామెన్ రిపోర్టర్స్ పాల్గొన్నారు.

## భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శిగా బండి సంజయ్



దిల్లీ:ప్రజాపాలన ప్రతినిధి: భాజపా జాతీయ కార్యవర్గాన్ని ఆ పార్టీ అధిష్ఠానం ప్రకటించింది. ఇందులో తెలుగు రాష్ట్రాల నుంచి పలువురికి చోటుదక్కింది. తెలంగాణ భాజపా మాజీ అధ్యక్షుడు బండి సంజయ్ ను కొత్తగా జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమించింది.. జాతీయ ఉపాధ్యక్షురాలిగా డీకే అరుణ (తెలంగాణ), జాతీయ ప్రధాన కార్యదర్శులుగా తరుణ్ చుగ్, సునీల్ బన్సల్, కార్యదర్శిగా సత్యకుమార్ (ఏపీ)ను కొనసాగించనున్నట్లు వెల్లడించింది. అలాగే, పార్టీ వ్యవహారాల ప్రధాన కార్యదర్శిగా బీఎల్ సంతోష్, సంస్థాగత వ్యవహారాల ఉప ప్రధాన కార్యదర్శిగా శివప్రకాశ్‌ను కొనసాగించనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఉత్తర్వులు జారీ చేశారు..

## మొహరం సందర్భంగా మహమ్మద్ ఆధ్వర్యంలో రొట్టెలు పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే వెలంపల్లి



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: పశ్చిమ నియోజకవర్గంస్థానిక పంజా సెంటర్ లో వైకాపా మైనారిటీ సీనియర్ నాయకులు ఎండి మహమూద్, వాజిద్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన షర్బత్ రొట్టెలు పంపిణీ కార్యక్రమంలో దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలోముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజలకు రొట్టెలు షర్బత్ పంపిణీ చేసిన మాజీ మంత్రి,పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు వెల్లంపల్లి శ్రీనివాసరావు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య సంక్షేమ రాజ్యాన్ని కాపాడుకోడానికి హజ్రత్ ఇమామ్ హుస్సేన్ చేసిన ప్రాణత్యాగం చారిత్రాత్మకం.మొహర్రం సందర్భంగా నాటి వీరోచితగాధను స్మరించుకుందమన్నారు,త్యాగానికి ప్రతీక మొహర్రం అని అన్నారు మొహర్రం సందర్భంగా ఈ సేవ కార్యక్రమం చేయడం మంచి జరుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో 55వ డివిజన్ కార్పొరేటర్ శిరంసెట్టి పూర్ణ,ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కొనకళ్ల విద్యాధర రావు, బాషి,ఇమామ్ ఖాన్, మొహమ్మద్,నాహిద్ బాజీ, రెహమాన్ ఖాన్ ఎండి, సమీర్ ముల్లా,అతిక్,తదితరులు పాల్గొన్నారు.

## మైలవరం తేలప్రోలులో జగనన్న కాలనీలను సందర్శించిన అక్కల.గాంధీ



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం. జగనన్న మోసం పేదవాడి.కి కనీళ్లు.జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా డిజిటల్ క్యాంపెనింగ్లో భాగంగా జగనన్న కాలనీలను సందర్శించన చేయనున్న జనసేననాయకులు,మైలవరం నియోజకవర్గం తేలప్రోలులో జగనన్న కాలనీలను సందర్శించిన.. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామమోహన్ రావు (గాంధీ )మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం లక్ష యనబై వేలు ఇచ్చి పేద ప్రజలను ఇల్లు కట్టుకోమంటే,రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు పనికిరాని భూములలో ఒక సెంటు భూమి ఇచ్చి గొప్పలు చెప్పుకుంటుంది.–680 ఎకరాలకు గాను కేవలం 250 ఎకరాలు మాత్రమే ఇల్లు మొదలుపెట్టారు మిగిలిన 400 ఎకరాలు నిరుపయోగంగా ఉందని తెలియజేశారు.. అధికార పార్టీ పేద మధ్య తరగతి వాళ్లకు. ఇచ్చిన కొన్ని స్థలాలలో ఇల్లు కట్టుకోనే పరిస్థితి కూడా లేదు.చిన్నపాటి వర్షం కురిస్తే ఫౌండేషన్ తో సహా కొట్టుకుపోయిన పరిస్థితులు ఇక్కడ చూస్తున్నాం... ముఖ్యంగా ఇక్కడ కాలనీలలో వీళ్లకు ఇచ్చే అరకొర డబ్బులు. లక్ష యనబై వేలులలో కూడా జే టాక్స్ వసూలు చేస్తున్నారని తెలిపారు..జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వకముందు చెప్పిందొకటి. ముఖ్యమంత్రి అయ్యాక చేసింది ఒకటి... మాట తప్పం మడం తిప్పం అని ప్రజలకు ఇచ్చిన మాటనునిలబెట్టుకోలేకపోయారు.. రోడ్డులు సరిగా లేకపోవటం వలన ఇసుక,సిమెంట్ తోలుకోవలన్న అధికంగా డబ్బులు అవుతున్నాయి అని ఇక్కడ ఇల్లు కట్టుకునే కొంతమంది చెపుతున్నారు..ఇక్కడ ఇల్లు కట్టుకోవాలంటే 9 నుంచి 10 లక్షలు దాక అవుతుందని ఇక్కడ ఉన్న వాళ్ళు అంటున్నారు,. మంత్రి జోగి రమేష్ 100% ఇల్లు పూర్తయ్యాయని అన్నారు... కానీ నిజానికి కేవలం 20 శాతం మాత్రమే పూర్తయ్యాయని మేము ఆధారాలతో సహా నిరూపిస్తామని...వైసిపి నాయకులకు మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ రామ్మోహన్రావు సవాల్ విసిరారు.. కొత్త ప్రభుత్వం వచ్చాక పేదలందరూ అన్ని సౌకర్యాలతో వాళ్లు కోరుకున్నట్టుగాఇల్లు కట్టించి ఇస్తామని. జనసేన పార్టీ నాయకుడు గాంధీ అన్నారు..ప్రజలు తరపున జనసేన పార్టీ ఎప్పుడు ఉంటుందని గాంధీ తెలియజేశారు...ఈ కార్యక్రమంలో మైలవరం నియోజవర్గం ఇంచార్జ్ అక్కల రామ్మోహన్ రావు. జిల్లా కమిటీ మెంబర్ చింతల లక్ష్మి. కొండపల్లి జనసేన నాయకులు రాగాల నాని.... సాయి..సుజాత.. ప్రవీణ్... జి కొండూరు మండల పార్టీ అధ్యక్షులు నరసింహారావు జనసేన పార్టీ నాయకులు బత్తిని శ్రీనివాస్. రామారావు. శ్రీను. సురేష్, ధర్మారావు,ఆదినారాయణ మూర్తి,నాంచారయ్య,కృష్ణారావు, సిరిపురం సురేష్, సాంబ, ఈశ్వర్, వెంకీ, చెల్లు కోటేశ్వరరావు, జాన్, నాగేంద్ర, పవన్..జన సైనికులు. పాల్గొన్నారు

# పీఎస్ఎల్వీ సీ56 ప్రయోగానికి కౌంట్‌డౌన్ మొదలు..

**(మొదటి పేజీ తరువాయి)** పీఎస్ఎల్వీ సీ56 ప్రయోగానికి శనివారం కౌంట్‌డౌన్ మొదలైంది. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోటలో ఉన్న సతీశ్ ధావన్ అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుంచి ఆదివారం ఉదయం 6.30 గంటలకు ఈ ప్రయోగం చేపట్టనుంది. సింగపూర్‌కి చెందిన రాడార్ ఇమేజింగ్ ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్ డీఎస్–ఎస్ఏఆర్‌తోపాటు మరో ఆరు ఉపగ్రహాలను నింగిలోకి పంపనున్నారు. సింగపూర్ ప్రభుత్వ ఏజెన్సీలకు అవసరమైన ఉపగ్రహ ఛాయాచిత్రాలను ఇది అందించనుంది. ఇస్రో ఈ నెలలో చేపట్టనున్న రెండో ప్రయోగం ఇది. చంద్రుడిపై పరిశోధనల కోసం ఈ నెల 14న చంద్రయాన్–3ని ఇస్రో విజయవంతంగా ప్రయోగించిన విషయం తెలిసిందే. ఇంతముందెన్నడూ ఎవరూ చేరని చంద్రుడి దక్షిణ భాగాన్ని చేరుకోవడమే లక్ష్యంగా ఇస్రో ఈ ప్రయోగాన్ని చేపట్టింది. అంతా సజావుగా సాగితే ఆగస్టు 23న సాయంత్రం ల్యాండర్ చంద్రుడిపై కాలు మోపనుంది.

# పర్చూరును గుండెల్లో పెట్టుకొని చూసుకుంటా..

- పర్చూరు నియోజకవర్గ సమావేశంలో యువనేత లోకేష్
- తెలుగుదేశం పార్టీకి. కార్యకర్తలే శాశ్వతం!
- పర్చూరు ప్రజలు చాలా తెలివైన వాళ్ళు
- ఈసారి పర్చూరు గెలుపుపై కాదు...మెజారిటీపైనే దృష్టిపెట్టాలి
- సాంబన్న ప్రజలందరికీ అండగా ఉంటాడు
- జగన్ పని అయిపోయింది... రాబోయే 9నెలలే కీలకం!
- సాంబన్న పర్చూరు బాధ్యత నాదే
- నిత్యం ప్రజల్లో ఉండి అరా చకపాలనపై చైతన్యం తీసు కురండి
- లోకేష్ సాంబన్న నినాదాలతో మార్మోగిన సభా ప్రాంగణం
- హ్యాట్రిక్ విజయం మనదే, సాంబన్నకు మినిస్టర్ ఇవ్వాలని నినాదాలు
- భారీగా హాజరైన పర్చూరు కార్యకర్తలు నాయకులు
- కూరగాయల గజమాలతో సత్కారం
- యువగళం లోకేష్ చిత్రపటం తో అద్భుత జ్ఞాపిక అందజేసిన ఎమ్మెల్యే ఏలూరి




పర్చూరు, జూలై 29, ప్రజాపాలన : తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే శాశ్వతమని...,ఎండా, వానను తట్టుకుని 2200 కి.మీ.పాదయాత్ర పూర్తి చేశాను, 5 కోట్లమంది ప్రజల ఆశీస్సులు,తెలుగుదేశంపార్టీ కుటుంబసభ్యుల ప్రోత్సాహమే, నన్ను ముందుకు నడిపిస్తోందని, టిడిపి యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. గుండ్లాపల్లి క్యాంప్ సైట్‌లో, పర్చూరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో, యువనేత ఆత్మీయ కరచాలనం, సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... టీడీపీ కార్యకర్తలకు ఇబ్బంది వస్తే, నేరుగా పార్టీనే స్పందిస్తోంది. ఏ పార్టీ చేయని విధంగా కార్యకర్తలకు సంక్షేమ నిధితో పాటు, బీమా కల్పించాం. జిల్లాలో పెద్దాయన అని చెప్పుకుని తిరిగిన వ్యక్తి, పార్టీ మారారు... కానీ కార్యకర్తలు మారలేదు.నాయకులు వస్తా పోతుంటారు, కార్యకర్తలే శాశ్వతం.గత నాలుగేళ్లలో ఎంతోమంది ప్రాణాలు పోగొట్టుకున్నారు. ..అక్రమ కేసులు ఎదు ర్కొంటున్నారు. రాష్ట్రం సరైన దారిలో లేదు. రాబోయే తరాలు బాగుండాలంటే, చంద్రబాబు సీఎం అవ్వాలి. మొదట టీడీపీ శ్రేణులపై దాడులు చేశారు,తర్వాత ఎస్సీ, ఎస్టీ, బీసీలపై దాడులు చేశారు,ఇప్పుడు ఏకంగా పోలీసులపై కూడా దౌర్జన్యాలు చేస్తున్నారు. ఎన్నికలకు ఇంకా తొమ్మిదినెలల సమయం ఉ ంది. అందరం కలసి పోరాడి, పార్టీని అధికారంలోకి తీసుకు రావాలి.పని చేసేవాళ్లను ప్రోత్సహి స్తా.మన బూత్..మన భవిష్యత్ కార్యక్రమం ద్వారా,అందరూ ప్రతి బూత్‌వారీగా పార్టీకి మెజార్టీ తీసుకురండి,మీ భవిష్యత్ నేను చూసుకుంటా.

**పర్చూరులో మళ్లీ పసుపుజెండా ఎగరాలి!**

పర్చూరులో మళ్లీ టీడీపీ జెండా ఎగరాలి, ఏలూరి సాంబశివరావును భారీ మెజార్టీతో గెలిపించాలి. ప్రభుత్వ ఎదురుదాడులను, పర్చూరు ప్రజ లు ఎదుర్కొన్నారు. పర్చూరు ప్రజలు చాలా తెలివైన వాళ్లు. ఈసారి మనం గెలుపుపై కాదు..మెజారిటీపై దృష్టి సారించాలి. క్లస్టర్, బూత్, యూనిట్, మండల అధ్యక్షులు కలసి పని చేయాలి. వారానికి 5 రోజులు... రోజుకు 2 గంటలు కష్టపడండి. విద్యుత్ ఛార్జీలు, ఆర్టీసీఛార్జీలు, పెట్రోల్, గ్యాస్ ఛార్జీలు విపరీతంగా పెరిగాయి. సంక్షేమ కార్యక్రమాలు అర్హులకు అందడం లేదు.

**ప్రతిగడప తలుపుతట్టండి!**

మనం మహాశక్తి కార్యక్రమం తీసుకొచ్చాం... అధికారంలోకి వచ్చిన యేడాదిలో అమలు చేస్తాం. ప్రతి ఇంటి తలుపు తట్టండి..చివరి ఓటు పడే వరకూ కావలా కాయాలి.నేను పాదయాత్ర ప్రారంభించినప్పుడు,అడ్డుకుంటామని అన్నారు. కానీ కార్యకర్తలు వైసీపీ వాళ్లకు బుద్ధి చెప్పా రు. పలానా వ్యక్తి ఓటే వేయరు అని అనుకోవద్దు..ఒకటికి పదిసార్లు తిరగండి. మంగళగిరిలో ఓడిపోయానని నేను వదిలి వెళ్లలేదు. ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నాను. మిమ్మల్ని అక్రమంగా ఇబ్బంది పెట్టిన వారిని, నేను వదిలిపెట్టను. మీకు ఏలూరి సాంబశివరావు అండగా ఉంటాడు. పర్చూరును గుండెల్లో పెట్టి చూసుకుంటా. పర్చూరు బాధ్యత నాదే అని లోకేష్ అన్నారు.ఈ 9 నెలల సమయం చాలా కీలకం. జగన్ పనైపోయిందన్న భావన లో వైసీపీ కార్యకర్తలున్నారు. జగన్ తీరు నచ్చక, టీడీపీకి ఓటేయడానికి వైసీపీ కార్యక ర్తలు కూడా సిద్ధంగా ఉన్నారు. నిత్యం ప్రజల్లో ఉండి, జగన్ అరాచకపాలనపై, చైతన్యం తీసుకురండి.

**నినాదాలతో సభా ప్రాంగణం దద్దరిల్లింది.**

గుండ్లపల్లి సభా ప్రాంగణం పర్చూరు నియోజకవర్గ ప్రజలతో కిక్కిరిసింది. నియోజకవర్గ వ్యాప్తంగా మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. నాయకులు, కార్యకర్తలతో...సభా ప్రాంగణం.., జన సంద్రాన్ని తలపించింది. తొలుత ఎమ్మెల్యే ఏలూరి, యువ నేత లోకేష్ కు గులాబీ మాల తో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి, తెలుగుదేశంపార్టీ నాయకులు గెలాక్సీ గ్రానైట్ తో, తయారు చేయించిన యువనేత అద్భుతచిత్రాన్ని (జ్ఞాపిక)లోకేష్ కు అందజేశారు. అనంతరం రకరకాల కూరగాయలతో, తయారుచేసిన గజమాలతో, యువ నేతలు లోకేష్ ని, ఏలూరిని సత్కరించారు.

## ఘనంగా మొహర్రం వేడుకలు



గుడివాడ : పట్టణంలో మొహర్రం వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం స్థానిక వలివర్తిపాడురోడ్‌లోని 11వ వార్డులోని హరిజనకాలనీలో సయ్యద్ ఆరీఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పీర్లను ప్రత్యేక ఆలంకరణతో అలంకరించి పట్టణంలోని ప్రధాన రహాదారుల గుండా ఊరేగించారు. ఈ సందర్భంగా సయ్యద్ అరీఫ్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త మనుమడు హుస్సేన్ ఇబ్న్ ఆలీ కర్బలా యుద్ధంలో ఇదే నెల పదవ రోజున అమరుడయ్యారని, పవిత్ర యుద్ధంలో అసువులుబాయడంతో వారి జ్ఞాపకార్థం మొహర్రం పండుగను గత 20సం॥ల నుండి జరుపుకుంటూ వస్తున్నామన్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో ఈ పండుగను పీర్ల పండుగ అని కూడా పిలుస్తారన్నారు. కులమతాల కతీతంగా పిల్లలు, యువకులు ఉత్సాహంగా గంధం చల్లుకునీ, ఊరేగింపులో పాల్గొన్నారు. ఊరేగింపుకు తిలకించేందుకు పట్టణ ప్రజలు ఆసక్తి కనబరిచారు. ఈ కార్యక్రమంలో నజ్మా, ఫిరోజ్, నిజాతున్నీసా, కాశీ, అహమ్మద్ బేగ్, బాజీ, గోరా, ఖాదర్ బాషా, పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో జ్ఞానాన్ని మరింత పెంచేందుకు పుస్తకమిత్ర లైబ్రరీ: వాసవి క్లబ్(యుఎస్ఏ) ఎలెక్టెడ్అధ్యక్షులు బాపనపల్లిరమేష్



వేటపాలెం, జూలై 29, ప్రజాపాలన : విద్యార్థులలో జ్ఞానాన్ని మరింత పెంచేందుకు, వారిలో సృజనాత్మకతను వెలికి తీసేందుకు, పుస్తకమిత్ర లైబ్రరీ చేయూత నందిస్తుందని,వాసవి క్లబ్ (యుఎస్ఏ)ఎలెక్టెడ్ అధ్యక్షులు బాపనపల్లి రమేష్ అన్నారు.వేటపాలెం మండలం, అక్కాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ఎన్నారై వాసవీ క్లబ్ అసోసియేషన్ వారిచే, లైబ్రరీ బుక్స్ ఉచితంగా ఇచ్చే కార్యక్రమానికి, వాసవి క్లబ్ (యుఎస్ఏ)ఎలెక్టెడ్ అధ్యక్షులు బాపనపల్లి రమేష్ విచ్చేసి, లైబ్రరీని ఆవిష్కరించారు. ఒక మంచి పుస్తకం వందమంది స్నేహితులతో సమానమ ని, పుస్తక మిత్ర అయిన లైబ్రరీని, విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వక్తలు కోరారు. సమన్వయకర్తగా సి.ఏ.ప్రసాద్ వ్యవహ రించిన ఈ కార్యక్రమంలో, గీతా సర్వీస్ ట్రస్ట్ ఛైర్మన్ వలివేటి మురళికృష్ణ, మనోహర్, ప్రధానోపాధ్యాయులు భవనం బద్రిరెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మేడిపండు చందాన వైసిపి పాలన: యువ గళం రూపకర్త టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



చీరాల, జూలై 29, ప్రజాపాలన : మేడి పండు చూడ మేలిమై ఉండు, పొట్ట విప్పి చూడ పురుగులుండు అన్న చందాన, ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వ పాలన ఉందని, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువ గళం రూపకర్త నారా లోకేష్, వైసీపీ పాలన తీరును ఎద్దేవా చేశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువగళం పాదయాత్ర రూపకర్త నారా లోకేష్ పాదయాత్ర పర్యటనలో, గుండ్లాపల్లి గ్రోత్ సెంటర్ నందు, ఆయా నియోజకవర్గాల అభివృద్ధికి తీసుకోవలసిన విషయాలను, వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందు లపై వాళ్ల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యువ నేత లోకేష్ మాట్లాడుతూ, మహిళలకు భద్రత, రక్షణ లేదని, ప్రజా కంఠకుడి పరిపాలనలో, రాష్ట్రం అన్నిరంగాలలో వైఫల్యం చెందిందన్నారు. రాష్ట్ర సంపదను వైసీపీ అధినేత, నాయకులు దోచుకుంటూ, రాష్ట్రా న్ని దివాళా దిశగా తీసుకెళ్ళారని వైసిపి తీరుపై ధ్వజ మెత్తారు. అనేక అంశాలను లోకేష్ ప్రస్తావించారు. ఈ ఆత్మీయ సమావేశానికి, పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎం.ఎల్.సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, పర్చూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు, చీరాల నియోజకవర్గ ఇన్చార్జి ఎం.ఎం.కొండయ్య, కందుకూరు ఇన్చార్జి ఇంటూరి నాగేశ్వరరావు, సంతనూతలపాడు ఇంచార్జి విజయ్‌కుమార్, యువ నేతలు దామ చర్ల సత్య, యం.అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ అండ్ క్లీన్ చీరాల కోసం ఎమ్మెల్యే, వైసీపీ ఇన్చార్జిల కృషి ప్రశంసనీయం: మాజీ సర్పంచ్ జె.వి.రామారావు

**గ్రీన్ బాపట్ల జిల్లాతో పాటు, గ్రీన్ అండ్ క్లీన్ చీరాలయే ప్రధాన లక్ష్యం**



వేటపాలెం, జూలై 29, ప్రజాపాలన : పర్యావరణ పరిరక్షణలో భాగంగా, గ్రీన్ బాపట్ల జిల్లాతో పాటు, గ్రీన్ అండ్ క్లీన్ చీరాలయే ప్రధాన లక్ష్యంగా, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైసీపీ ఇన్చార్జ్ కరణం వెంకటేష్ లు చేస్తున్న కృషి ప్రశంసనీయమని, ఏ.కె.పి. కన్వీ నర్, అక్కాయిపాలెం మాజీసర్పంచ్ జంగిలి వెంకట రామారావు అన్నారు. గ్రీన్ బాపట్ల జిల్లా పేరిట, ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా, వేటపాలెం మండలం,అక్కాయిపాలెం సచివాలయం పరిధిలోని, బండోడుడొంక రోడ్డుకిరువైపులా మొక్కలు నాటారు. ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి ఆదేశానుసారం, వైసిపి చీరాల నియోజకవర్గ ఇంచార్జి కరణం వెంకటేష్ సూచనల మేరకు, ఈ కార్యక్ర మాన్ని నిర్వహించామని, మాజీ సర్పంచ్ జంగిలి వెంకట రామారావు తెలిపారు.కార్యక్రమంలో ఎంపీడీఓ నేతాజీ, స్పెషల్ ఆఫీసర్ కాశీ విశ్వ నాథ్, సెక్రటరీ పూర్ణకుమారి, ఏ.కె.పి.కన్వీనర్ జంగిలి.రామారావు, కర్రా.వెంకటేశ్వర్లు, విజయ్‌బాబు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణపై విద్యార్థి దశ నుండే అవగాహన: చీరాల మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి



చీరాల, జూలై 29, ప్రజాపాలన : పర్యావరణ పరిరక్షణ పై, విద్యార్థి దశ నుండే అవగాహన కలిగి ఉండాలని, చీరాల మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి అన్నారు. గ్రీన్ బాపట్లలో భాగంగా, 2 లక్షల మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా, ప్రొటెక్ట్ సంస్థ ఆధ్వర్యంలో, చీరాల హయ్యర్ పేటలోని స్పెషల్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాల నందు, విద్యార్థినీ, విద్యార్థులకు పర్యావరణం పై అవగాహన కల్పించి, మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా కమిషనర్ రామచంద్రారెడ్డి మాట్లా డుతూ, ప్రతిఒక్కరూ కనీసం ఒక్క మొక్కనన్నా నాటేలా చూడాలని, అలాగే మొక్కలు నాటడంతో పాటు, మొక్కలను సంరక్షించాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ప్రొటెక్ట్ సంస్థ కార్యదర్శి శవనం చంద్రారెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు ఎస్.శిరీష, ఉపాధ్యాయులు సిహెచ్.మాధవి, కె.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే ఆరోగ్యం



వేటపాలెం, జూలై 29, ప్రజాపాలన : తల్లులు, పిల్లలకు బాల్యం నుండి పౌష్టికాహారాన్ని అందించి, సహకరించాలని డాక్టర్ మౌనిక తెలిపా రు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో, వేటపాలెం రైల్వేస్టేషన్ రోడ్ లో గల, బాబా వైద్యశాలలో మాత శిశుసంరక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మౌనిక మాట్లాడుతూ, గర్భం దాల్చిన తర్వాత క్రమం తప్పకుండా, పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు, ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. డాక్టర్ దివి పవన్ మాట్లాడుతూ, స్త్రీలు కాన్పుకు,కాన్పుకు మధ్య రెండు సంవత్సరాలు ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా గర్భవతులకు, బాలింతలకు,పిల్లలకు, రొట్టెలు,బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారు.కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు బట్ట మోహన రావు, కార్యదర్శి ఏవి సురేష్, డాక్టర్ కారంచేటి శివరామకృష్ణ, కొత్త వాసు, నున్న నాగేంద్రరావు, కదిరి భాష తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ విద్య - సంక్షేమ, మౌలిక వసతుల కార్పొరేషన్ (ఏపీఈడబ్ల్యూఐడిసి) ఛైర్మన్ గా యనమల నాగార్జున యాదవ్



పల్నాడు జిల్లా .నరసరావుపేట. జూలై 28 (ప్రజాపాలన ప్రతినిధి): వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి యనమల నాగార్జున యాదవ్‌ను ఆంధ్రప్రదేశ్ విద్య - సంక్షేమ, మౌలిక వసతుల కార్పొరేషన్ (ఏపీఈడబ్ల్యూఐడిసి) ఛైర్మన్ గా యనమల నాగార్జున యాదవ్‌ను నియమితులైన సందర్భంగా మర్యాదపూర్వకంగా నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ని కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన యనమల నాగార్జున యాదవ్ , షేక్ కార్పొరేషన్ ఛైర్మన్ ఖాజావలి మాస్టర్ , నరసరావుపేట ఎంపీపీ శ్రీనివాస రావు , జడ్పిటిసి చిట్టిబాబు , వైస్-ఎంపీపీ వెంకటప్ప రెడ్డి , మూరే రవీంద్ర , కనక పుల్లారెడ్డి , బీరం భాస్కర్ రెడ్డి , హనిమిరెడ్డి , సా నికమ్మ కోటిరెడ్డి , కారుమంచి మీరావలి మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భాజపాలో చేరనున్న సినీనటి జయసుధ?



హైదరాబాద్: సినీనటి, మాజీ ఎమ్మెల్యే జయసుధ భాజపాలో చేరనున్నట్టు సమాచారం. శనివారం ఆమె కేంద్ర మంత్రి, తెలంగాణ భాజపా అధ్యక్షుడు కిషన్‌రెడ్డిని కలిసి తాజా రాజకీయాలపై చర్చించారు.. ఈ సందర్భంగా భాజపాలో ఆమె చేరికపై చర్చించినట్టు తెలుస్తోంది. జయసుధ భాజపాలో చేరితే సికింద్రాబాద్ లేదా ముషీరాబాద్ నుంచి పోటీ చేసే అవకాశముంటుందని భావిస్తున్నారు. భాజపా చేరికల కమిటీ ఛైర్మన్ ఈటల రాజేందర్ ఇటీవల ఆమెతో సమావేశమై పార్టీలోకి ఆహ్వానించగా, అందుకు సుముఖత వ్యక్తం చేశారు. అయితే, భాజపాలో చేరికపై జయసుధ స్పందించాల్సి ఉంది. గతంలో ఆమె కాంగ్రెస్‌పార్టీ తరఫున సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిపొందిన విషయం తెలిసిందే. కొంత కాలంగా ఆమె క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉన్నారు..




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

**ఆదివారం 30, జులై 2023**

## ఐన్‌స్టీన్: మనకు తెలియని మరిన్ని లోతులు..!

క్రిస్టోఫర్ నోలన్ తీసిన Oppenheimer సినిమాను చూశాను. అణు శాస్త్రవేత్త జూలియస్ రాబర్ట్ ఓపెన్ హైమర్ జీవిత కథ ఆధారంగా నిర్మించిన చిత్రమది. ఈ సినిమాలో పలు మార్లు కన్పించే మహా వైజ్ఞానికుడు ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ వలే ఓపెన్ హైమర్ కూడా యూదు మతస్థుడు. అమెరికా ప్రిన్సిటన్ విశ్వవిద్యాలయంలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్‌లో చాలాకాలం పని చేశాడు. వివిధ అంశాలపై ఐన్‌స్టీన్‌తో అభిప్రాయ భేదాలు ఉన్నప్పటికీ ఆ మహాశాస్త్రవేత్తను ఓపెన్ హైమర్ అమితంగా అభిమానించేవాడు. 1965 డిసెంబర్‌లో పారిస్‌లోని యునెస్కో హౌజ్‌లో ప్రసంగిస్తూ విజ్ఞానశాస్త్ర పురోగతికి ఐన్‌స్టీన్ అందించిన తోడ్పాటును ప్రశంసించడమే కాకుండా 'ఆయన ఒక గొప్ప మానవతావాది, విశాల హృదయం ఉన్న మనీషి' అని ఓపెన్ హైమర్ ప్రస్తుతించాడు. ఆయన ఇంకా ఇలా అన్నాడు: 'మానవాళి సమస్యలపట్ల ఐన్‌స్టీన్ దృక్పథాన్ని ఒక్కమాటలో వర్ణించాలంటే సంస్కృత పదం 'అహింస'ను ఎంచుకుంటాను'.ఇరవయో శతాబ్ది వైజ్ఞానిక, సాంకేతికత విప్లవాల మూలపురుషులలో ఐన్‌స్టీన్ అగ్రగామి. విజ్ఞానశాస్త్రంలోనే కాకుండా ప్రపంచ వ్యవహారాలలో ప్రగాఢ ఆసక్తి ఉన్న శాస్త్రవేత్త ఆయన. శాస్త్రీయ సంగీతంలో ప్రగాఢ అనురక్తి ఉండడమే కాదు, వయలిన్‌పై సరిగమలను పలికించడంలో నిష్ణాతుడు కూడా. తన కాలం జాతీయ, అంతర్జాతీయ వ్యవహారాలను ఆయన నిశితంగా గమనించేవారు. వివిధ విషయాలపై ఆయనకు సునిశ్చిత అభిప్రాయాలు ఉండేవి. అవి ఆయన సమకాలికులకే కాదు, నేటికీ స్ఫూర్తిదాయకమైనవే. శాస్త్రవేత్తగా ఐన్‌స్టీన్ గురించి మాట్లాడగలిగే అర్హతలు నాకు లేవు. అయితే ఒక నైతిక చింతకుడుగా ఐన్‌స్టీన్ గురించి ఈ వ్యాసంలో రాయదలుచుకున్నాను. జర్మన్-అమెరికన్ చరిత్రకారుడు ఫ్రిట్జ్ రిచర్డ్ స్టెర్న్ (1926- 2016) పుస్తకం Einstein German World అధ్యయనం ఆధారంగా నా ఆలోచనలను చెప్పదలుచుకున్నాను. 1999లో తొలుత ప్రచురితమైన ఈ పుస్తకం ఇరవయో శతాబ్దిలో జర్మనీ చరిత్రను, ముఖ్యంగా ఆ చరిత్రలో యూదుల స్థానాన్ని విస్తృతంగా చర్చించింది. తన తల్లిదండ్రులకు ఐన్‌స్టీన్ స్నేహితుడు కావడం కూడా స్టెర్న్‌ను ఈ పుస్తక రచనకు ప్రేరేపించింది. రాజకీయాలు, నైతిక అంశాలపై ఐన్‌స్టీన్ వ్యాఖ్యలు కొన్నిటిని ఈ వ్యాసంలో సవ్యాఖ్యానంతో ఉటంకిస్తాను. 1901లో యువ ఐన్‌స్టీన్ ఇలా ఉద్ఘాటించారు: 'అత్యంత ప్రామాణికంగా పరిగణిస్తున్న విషయాన్ని, ఒక వ్యక్తి సాధికారతను గుడ్డిగా విశ్వసించడం సత్యానికి మహా చెడ్డ శత్రువు అవుతుంది'. వైజ్ఞానిక పరిశోధనా వ్యవస్థలను దృష్టిలో ఉంచుకునే ఆయన ప్రధానంగా ఈ వ్యాఖ్య చేశారని భావించవచ్చు. అయితే తరుణ వయస్కులు తమ తల్లిదండ్రుల మాటను అనుసరించడం అన్ని వేళల ప్రయోజనకరంగా ఉండక పోవచ్చు. అలాగే అన్ని కాలాలలోనూ, సమస్త దేశాలలోనూ సకల స్త్రీ పురుషులు తమ రాజకీయ అధినేతలను విశ్వసించడం పరిపాటిగా ఉన్నది. ఇది చాలవరకు అనాలోచితమని మరి చెప్పనవసరం లేదు. తమ పాలకుల మాటను తుచ తప్పకుండా పాటించమనడం వివేకవంతమైన సలహా కాబోదు.జర్మన్ సామ్రాజ్యంలో జన్మించిన ఐన్‌స్టీన్ తన కౌమార దశలో స్విట్జర్లాండ్‌కు వెళ్లారు. జూరిఖ్ నగరంలో ఆయన తొలి వైజ్ఞానిక పరిశోధన కృషి జరిగింది. 1913లో మూడు పదుల వయస్సులో ఉండగా శ్రేయోభిలాషులు నచ్చజెప్పిన మీదట జర్మనీ రాజధాని, జర్మన్ వైజ్ఞానిక పరిశోధనలకు కేంద్రమయిన బెర్లిన్ నగరానికి వెళ్లడానికి ఐన్‌స్టీన్ అంగీకరించారు. బెర్లిన్‌లో తన కొత్త వైజ్ఞానిక సహచరులను ఆయన బాగా ఇష్టపడ్డారు. అయితే జర్మన్ ప్రజల ఆచార బద్ధత, పితృభూమిపట్ల అవిమర్శనాత్మక అంకిత భావం ఆయనకు ఏ మాత్రం నచ్చలేదు. 1914 జనవరిలో ఆయన ఇలా రాశారు: 'స్వేచ్ఛా చింతన, భావాలను నిస్సంకోచడంగా వ్యక్తీకరించడం జర్మన్ స్వభావానికి విరుద్ధ లక్షణంగా కనిపిస్తుంది'. అదేకాలంలో ఆయన జర్మన్ల స్వాభావిక దాస్య ప్రవృత్తి గురించి కూడా నిష్కర్షగా మాట్లాడారు (ఈ వ్యాఖ్యలు వర్తమాన భారతదేశ పరిస్థితులకు, భారతీయులకూ వర్తిస్తాయి). మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభమైన తరువాత జర్మన్ సమాజంలో యుద్ధోన్మాదం పెచ్చురిల్లిపోవడం ఐన్‌స్టీన్‌ను కలవరపరిచింది. 'అధికార దాహం, పేరాశతో పాటు విద్వేషం, కలహశీలత మొదలైనవి అసహ్యకరమైన అవగుణాలుగా పరిగణించాలని జర్మన్ ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. క్రైస్తవులమని ఘనంగా చాటుకునే జర్మన్ల జీవితాచరణలు క్రైస్తవ ధర్మాలు, విలువలకు విరుద్ధంగా ఉండడాన్ని ఆయన గర్హించారు. 'కీర్తనలతో కాకుండా కార్యాచరణలతో జీసస్‌ను గౌరవించాలని ఆయన సూచించారు. యుద్ధంపై మీ అభిప్రాయాలు ఏమిటో చెప్పాలని 1915లో బెర్లిన్‌లోని కళాకారుల, శాస్త్రవేత్తల వేదిక 'గ్యోథేబండ్' కోరగా ఐన్‌స్టీన్ తన సమాధానంలో ఇలా పేర్కొన్నారు: 'యుద్ధం మానసిక మూలాలు పురుష ప్రాణి దౌర్జన్యకర ప్రవర్తనలో జైవికంగా ఉన్నాయి'. పురుష ప్రవృత్తిలోని హింసాత్మక స్వభావం కేవలం దేశాల మధ్య యుద్ధాలలోనే కాదు, వర్తమాన భారతదేశంలో మతం లేదా రాజకీయాల పేరిట సంభవిస్తున్న హింసాకాండలో యువకులే ముందుండడంలేదూస్విస్-ఫ్రెంచ్ నవలా రచయిత రోమా రోలా (మహాత్మాగాంధీ, గురుదేవ్ రవీంద్రుడికి కూడా ఈయన సన్నిహిత మిత్రుడు)కు 1917 ఆగస్టులో రాసిన ఒక లేఖలో ఐన్‌స్టీన్ ఇలా పేర్కొన్నారు : '19వ శతాబ్ది తుది దశాబ్దాలలో జర్మనీ సాధించిన సైనిక విజయాలు జర్మన్ ప్రజలలో అధికారంలో ప్రగాఢ మతాభినివేశంతో కూడిన విశ్వాసాన్ని పాదుకొల్పాయి. విద్యాధికులలో కూడా ఇటువంటి విశ్వాసాలు దృఢంగా ఉన్నాయి. ఈ కారణంగా గోథే-షిల్లర్ కాలం నాటి ఆదర్శాలకు గౌరవాదరాలు పూర్తిగా లుప్తమైపోయాయి'. ఈ విషయంలోనూ వర్తమాన భారతదేశంలో సమాంతరాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అధికార ప్రాభవంతో చెలరేగిపోతున్న హిందూత్వ భావజాలం టాగోర్-గాంధీ యుగ విలువలు, సంప్రదాయాలను సమాజ జీవితం నుంచి చాలవరకు తుడిచిపెట్టింది. 'జాతీయవాద సంకుచితత్వం ఏ రూపంలో ఉన్నా ఐన్‌స్టీన్ అసహ్యించుకునేవాడు' అని ఫ్రిట్జ్ స్టెర్న్ వ్యాఖ్యానించాడు. అయితే, ఐరోపాలో అనుక్షణం నానా వేధింపులు, శిక్షల నెదుర్కొంటున్న యూదులు తమకొక సొంత దేశం కోసం ఆరాటపడడం న్యాయసమ్మతమేనని ఆయన విశ్వసించారు. ఆ కారణంగానే పాలస్తీనాకు యూదుల వలసలను ఐన్‌స్టీన్ సమర్థించారు. 'మన మతస్థులు, పరాయివారుగా పరిగణింపబడని ఒక చిన్న, సొంత ప్రాంతం ఈ భూమిపై ఉండాలి' అని ఆయన అన్నారు. ఈ దృక్కోణంలో ఐన్‌స్టీన్ ఒక జియోనిస్ట్. మధ్యాసియాలో ఒక యూదు రాజ్యం సృష్టిని ఆయన సంపూర్ణంగా ఆమోదించారు. అయిత ఆ యూదు రాజ్య పౌరులు జర్మన్లవలే స్వార్థపరులుగాను, సంకుచితపరులుగాను ఉండకూడదని ఆయన ఆశించారు. 1919 అక్టోబర్‌లో ఆయనిలా రాశారు: 'తన సొంత సామాజిక వర్గ ప్రయోజనాలను ఉపేక్షించకుండానే ఒకరు అంతర్జాతీయ దృక్పథాన్ని కలిగ ఉండవచ్చు' (ఈ సూత్రీకరణ రవీంద్రుని దృక్పథానికి భిన్నమైనది కాదు. సమ్మిళిత, శ్రుతి మించని జాతీయవాదాన్ని, ప్రపంచం పట్ల దాపరికం లేని స్వభావంతో మిళితం చేసేందుకు గురుదేవ్ టాగోర్ కూడా ప్రయత్నించారు).

# చట్ట సభల్లో బి'సి' బిల్లు చర్చకు వచ్చేనా?

### చట్ట సభల్లో బి 'సి 'లకు రిజర్వేషన్స్ ప్రవేశ పెట్టేదెప్పుడు..?

### బి'సి లకు రాజ్యాధికారం ఎప్పుడు?

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలైనప్పటికి జనాభాలో 50శాతం వున్న బి 'సి లకు రాజ్యాధికారంలో వాటా ఇవ్వక పోవడం వల్ల బి 'సి లకు సామాజిక ఆర్థిక రాజకీయ పంపిణీ న్యాయం అందని ద్రాక్షే అయింది. ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంలో ప్రభుత్వాలు పాలకులు బి' సి లకు స్వల్పకాలిక పథకాలు ప్రకటించి ఆశించిన మేరకు నిధులు కేటాయించక ఆశల పల్లకి లోకి తోచి అయోమయ విషవలయంలోకి నెట్టి వేసే సంస్కృతి రాజ్యమేలుతుంది. సంతుస్టీకరణ జిమిక్కులని ప్రదర్శించి మభ్యపెట్టే వాగ్దానాలతో ఓటు బ్యాంకుగా వాడుకునే సంస్కృతి నెలకొన్నది.రాజకీయ పార్టీలు ఎన్నికలప్పుడే బి సి జపం చేస్తూ సార్వత్రిక ఎన్నికల్లో చట్ట సభల్లో పోటీ చేయడానికి టిక్కెట్లు కేటాయింపులో బి'సిల పట్ల వివక్ష పాటించడం వల్ల ఎం 'బి 'సి లు కులవృత్తి దారులు చట్ట సభల్లో ప్రవేశించలేదు.ఎన్నికల సమయంలో పాలక పార్టీలు ప్రతిపక్ష పార్టీలు బి'సి సాధికారితపై ఇచ్చిన మాటలు నీటి మూటలైనాయి. సార్వత్రిక ఎన్నికల్లో లోకసభ అసెంబ్లీ అభ్యర్థులుగా బి'సిలకు టికెట్లు నిరాకరించడం పాలక పార్టీ ప్రతి పక్ష పార్టీల రాజకీయ విధానమైంది.గెలుపు గుర్రాల పేరున జాతీయ ప్రాంతీయ ఉప ప్రాంతీయ పార్టీలు ధనస్వాములకు స్కాం వీరులకుమాఫియా డాన్ లకు రియల్ వ్యాపారులకు పెట్టుబడి దారులకు వ్యాపార వాణిజ్య వేత్తలకు కార్పొరేట్ వేత్తలకు నేరచరితులకుటికెట్ల కెటాయింపులో పోటీ పడటం వల్ల రాజకీయ రంగం అవినీతి మయమైంది .రాజకీయాల్లో బి 'సి లు అంటరాని వారుగ పరిగణించే ధోరణులు ప్రభలడం పట్ల సామాజిక ఆర్థికవేత్తలు వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాను.

ఎన్నికల్లో విజయం సాధించటానికి ధన ప్రభావం అగ్రవర్ణ కుల ప్రభావంగీటు రాయికావడం గమనార్హం.దేశ జనాభాలో10 శాతాని కంటె తక్కువ వున్న అగ్రకులాల వారు చట్టసభల్లో ప్రవేశించి రాజ్యాధికారం చెలాయిస్తున్నారు. జనాభాలో దాదాపు 56 శాతం వున్న బి 'సిలు రాజ్యాధికారానికి దూరంగా ఉన్నారు.కనీస వసతులు లేక దారిద్ర్య రేఖ కింద జీవిస్తున్నారు విధ్య వైద్య సౌకర్యాలు అవస్థాపన సౌకర్యాలు అందుబాటులో లేక పేదరికం నిరుద్యోగం నిరక్షరాస్యత అల్ప పౌష్ఠికాహారం అనారోగ్యం సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్నారు.

ప్రజాస్వామ్యం సమాన వాటా

ప్రజాస్వామ్య దేశంలో అన్ని కులాల వారికి వారి జనాభా నిష్పత్తి ప్రకారం ప్రజాస్వామిక ప్రాతినిధ్య వాటా కల్పించాలి. దేశంలో స్వేచ్ఛా సమానత్వం సౌభ్రాతృత్వం సమాన అవకాశాలు అందరికీ కలిపించినప్పుడే సామాజిక న్యాయం సామాజిక సమానత్వం సమైక్యత సమగ్రత ఆర్థిక సమానత్వం సౌభ్రాతృత్వం శాంతి నెలకొంటుంది.

లికేంద్ర ప్రభుత్వ గణాంకాలు ' 'బి' సి ల ప్రాతినిధ్యం దేశములో బి'సి లకు రాజ్యాంగబద్ధమైన హక్కులు రాజకీయ హక్కులు భద్రత రక్షణ కల్పించాలి. కేంద్ర ప్రభుత్వం ఇటీవల సేకరించిన గణాంకాల ప్రకారం 75 ఏళ్ల స్వాతంత్ర భారత్ లో రాజకీయ రంగములో బి'సి ల ప్రాతినిధ్యం14 శాతం దాట లేదని వెల్లడించింది.కేంద్రమంత్రి వర్గంలోరాష్ట్ర మంత్రివర్గంలో లోక సభ రాజ్యసభ రాష్ట్ర అసెంబ్లీలో కౌన్సిల్ ల్లో బి' సి ల ప్రాతినిధ్యం పై జరిగిన సర్వేలో ఆసక్తికరమైన అంశాలు వెళ్ళడైనాయి. దేశ జనాభాలో 56 శాతం వున్న బి'సి లకు రాజకీయ రంగంలో ప్రాతినిధ్యం 14 శాతం మించక పోవటం వల్ల బి' సిల సంక్షేమం అభివృధి ఆశించిన మేరకు జరుగలేదు.75 యేళ్ల ప్రజాస్వామ్య గణతంత్ర భారత్ లో రాజ్యాంగ లక్ష్యాలైన సామాజిక ఆర్థిక రాజకీయ పంపిణీ న్యాయం బి 'సిలకు జరుగలేదు. ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్స్ ఆశించిన ఫలితాలు ఇవ్వలేదు అన్ని రంగాల్లో బి సి లకు అన్యాయం జరిగడం శోచనీయంబి 'సి'లు అన్నిరంగాల్లో నిర్లక్ష్యంలి రాజ్యాంగంలో చట్ట సభలకు ఎసీ' ఎస్టీ లకు సీట్ల రిజర్వేషన్స్ ప్రవేశ పెట్టి దేశ జనాభాలో 56 శాతం వున్న బిసి లకు చట్టసభల్లో సీట్ల్లు రెస్ర్వేషన్స్ ప్రవేశ పెట్టక అణిచివేశారు.దేశంలో ఉద్యోగ రంగములో బి 'సి ల వాటా 9 శాతం పారిశ్రామిక రంగములో బి 'సి ల వాటా 1 శాతం మాత్రమే వుంది. ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల్లో బి 'సి ల వాటా 5 శాతం దాటలేదు. పీడిత కులాల సంక్షేమం

ప్రపంచంలో అనేక దేశాల ప్రభుత్వాలు పీడిత 'తాడిత 'దళిత ఉపేక్షిత 'వర్గాలను సామాజిక ఆర్థిక రాజకీయ 'వైద్య :విద్య రంగాలలో సమగ్ర వికాసం కోసం కృషి చేస్తూ వుంటే మన దేశంలో పీడిత కులాలను అణిచివేయాలని చూడడం రాజ్యాధికారానికి దూరంగా ఉంచడం వల్ల రాజ్యాంగ లక్ష్యాలైన అందరికీ విధ్య అందరికీ వైద్యం అందరికీ ఉపాధి అనేది అందని ద్రాక్షగా మారింది.బి'సి సాధికారిత అధ్యయన కమిటీలి కేంద్ర ప్రభుత్వం 75 ఏళ్ల స్వాతంత్ర కాలములో దేశ జనాభాలో 56 శాతం వున్న బి' సి ల సామాజిక ఆర్థిక రాజకీయ. విధ్య వైద్య రంగాలలో శాస్త్ర సాంకేతిక వ్యాపార వాణిజ్య ఉద్యోగ రంగాల్లో సాధించిన ప్రగతి పురోగతి మీద అన్ని రంగాలలో బి 'సి లు ఎదుర్కొంటున్న సమస్యల మీద బి 'సిల అభివృధి సంక్షేమం కొరకు అమలైన చట్టాల ఫలితాల పట్ల సామాజిక వేత్తలు ఆర్థిక వేత్తలు పాలనావేత్తలు న్యాయ నిపుణులతో అధ్యయన కమిటీ వేసి బి 'సి ల సాధికారిత .పట్ల సమగ్ర అధ్యయనం చేయాలి .బి 'సి ల జనాభా గణన కులాల వారిగా జనాభా గణన చేసి కులాల వారిగా పథకాలు రూపొందించాలి బి 'సి లకు సబ్ ప్లాన్ అమలు చెయ్యాలి . బీ' సీ ల జనాభా నిష్పత్తి ప్రకారం బడ్జెట్లో నిధులు కేటాయించాలి. లోకసభ రాజ్య సభ రాష్ట్ర అసెంబ్లీలో కౌన్సిల్ ల్లో బి' సి లకు సీట్లు రిజర్వ్.చేస్తూ పార్లమెంట్లో బిల్లు ప్రవేశ పెట్టాలి.75 ఏళ్ల లొ చట్టసభ ల్లోకి ప్రవేశించని కులాలకు రాజకీయ ప్రాతినిధ్యం కలిపించాలి. జనాభా లో బి.సి ల వాటా ఎంతో రాజ్యాధికారంలోఅంతే వాటా ఇవ్వాలి. బి 'సి లకురాజ్యాంగం ప్రాథమిక హక్కులు రాజకీయ హక్కులు ఎన్నిక విధానం

రిజర్వేషన్స్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఏర్పాటు కేంద్ర రాష్ట్ర ఉమ్మడి జాబితా స్థానిక సంస్థల పరిపాలన విధానాల మీద నిపుణులచేతరాజ్యాంగం పట్ల అవగాహన చైతన్యం కలిగించాలి. కేంద్ర ప్రభుత్వం జనాభాలో 56 శాతం వున్న బి'సి' లకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు ప్రవేశ పెట్టాలి .56 శాతం జనాభా వున్న బి 'సి:లకు చట్ట సభల్లో ప్రాతినిధ్యం కలిపించటానికి రాజ్యాంగాన్ని సవరించాలి. పార్లమెంట్లో బీ' సీ బిల్లు ప్రవేశ పెట్టి బి సి ల రాజ్యాధికార సాధనకు ఉపక్రమించాలి. బిసి ల అభివృద్ధే దేశాభివృద్ధి దిశగా ప్రభుత్వం కార్యాచరణతో సంక్షేమ భారత్ నిర్మాణానికి సమాయాత్తం కావాలని ఆశిద్దాం

**నేదునూరి కనకయ్య**
**అధ్యక్షులు తెలంగాణ ఎకనమిక్ ఫోరం**
**హైదరాబాద్, 9440245771**

## కొరియా యుద్ధం : అమెరికా నేర్వాల్సిన గుణపాఠాలు !




అమెరికా అగ్రరాజ్యంగా వున్నందున, అది చేసిన తప్పుల ప్రభావాలు కూడా చాలా బలంగా వుంటాయి. ప్రాంతీయ ప్రధాన శక్తుల చట్టబద్ధమైన భద్రతా ఆందోళనలను గౌరవించాలన్నది ప్రధానంగా నేర్చుకోవాల్సిన విలువైన మొదటి పాఠం. ఇతర దేశాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోకుండా సంయమనం పాటించాలన్నది రెండో పాఠం. ఇక చివరిది, తన మాతృభూమిని పరిరక్షించుకోవాలన్న చైనా కృతనిశ్చయాన్ని అమెరికా ఎన్నడూ తక్కువగా అంచనా వేయరాదు. ఇది అన్నింటికంటే ముఖ్యమైనది. కొరియా యుద్ధ విమరణ సంధిపై సంతకాలు జరిగి గురువారానికి 70 ఏళ్ళు పూర్తయింది. ఈ సంస్మరణ దినానికి ముందుగా, అమెరికా అణు బాలిస్టిక్ క్షిపణి దక్షిణ కొరియాలోని బుసాన్‌లో పర్యటించింది. 1981 తర్వాత అమెరికా జలాంతర్గామి జరిపిన మొదటి పర్యటన ఇది. ఈ చర్య ఉత్తర కొరియాకు హెచ్చరిక మాత్రమే కాదని, చైనాను నిలువరించడానికి కూడానని కొంతమంది అమెరికన్ కాంగ్రెస్ సభ్యులు బహిరంగంగానే చెప్పారు.అయితే ఇదంతా చూస్తుంటే కొరియా యుద్ధం నుండి నేర్చుకున్న గుణపాఠాలను అమెరికా సీరియస్‌గా తీసుకోనట్లు కనిపిస్తోంది. ఆనాడు చేసిన తప్పులనే పునరావృతం చేయాలని చూస్తున్నట్లుంది. ఫలితంగా, ఈ యుద్ధ విరమణ సంధి డెబ్బయ్యవ వార్షికోత్సవ తరుణంలో, యుద్ధం వల్ల నేర్చుకున్న గుణపాఠాలను సమీక్షించాల్సిన అత్యవసర ప్రాధాన్యత వుంది. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత జరిగిన అత్యంత తీవ్రమైన ప్రాంతీయ ఘర్షణల్లో కొరియా యుద్ధం ఒకటి. అమెరికా సైనిక చరిత్రలో అతి పెద్ద ఓటమిగా దీన్ని పరిగణిస్తారు. అయితే పీడకలగా నిలిచిన ఆ పరాజయాన్ని అమెరికా మరిచిపోయినట్లు కనిపించడం విచారకరం. ఉద్దేశపూర్వకంగానే అమెరికా దీన్ని విస్మరిస్తోంది. గతం నుండి గుణపాఠాలు నేర్చుకోవడంపై అమెరికన్లు నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో కొత్త సంక్షోభాలు తలెత్తినపుడు వాటిని ఎదుర్కొనడంలో ఇబ్బందులు పడతారు. పైగా చేసిన పాత తప్పులనే మళ్లీ చేసే అవకాశం వుంటుంది. అంతకన్నా అధ్వాన్నమైన అంశమేమంటే, కొంతమంది అమెరికన్ రాజకీయ నేతలు ఈ కొరియా యుద్ధం నుండి పూర్తిగా తప్పుడు పాఠాలు నేర్చుకున్నారు. వాటిని ఉపయోగించే నేటి అమెరికా విదేశాంగ విధానానికి తప్పుడు మార్గనిర్దేశనం చేస్తున్నారు. దీంతో కొత్త సంక్షోభాలను, చివరకు యుద్ధాలను కూడా అమెరికా రెచ్చగొట్టడానికి దారితీస్తోంది.అమెరికాకు కొరియా యుద్ధం నేర్పిన మూడు పాఠాలను పేర్కొంటూ అమెరికా విదేశీ వ్యవహారాల మేగజైన్ ఒక వ్యాసాన్ని ప్రచురించింది. "నిరోధకతను, సంసిద్ధతను వాషింగ్టన్ ఎన్నడూ అలక్ష్యం చేయరాదు. సదా పోరాటానికి, సైనిక పాటవాన్ని పెంచుకోవడానికి సిద్ధంగా వుండాలి" అన్నది మొదటి పాఠం. "రాజకీయాలు, పోరాటాలు అనేవి లోతుగా పెనవేసుకున్నాయ"న్నది రెండో పాఠం. "ఒకసారి పోరాటం చెలరేగిన తర్వాత, మితిమీరిన స్వీయ నిగ్రహం మరింతగా దూకుడును ఆహ్వానించగలదు." అన్నది మూడో పాఠం. ఈ మూడు పాఠాలు చైనాను లక్ష్యంగా చేసుకున్నాయి. ముఖ్యంగా తైవాన్ సమస్యను ప్రస్తావిస్తున్నాయి. అమెరికా అగ్రరాజ్యంగా వున్నందున, అది చేసిన తప్పుల ప్రభావాలు కూడా చాలా బలంగా వుంటాయి. వాటి వల్ల తనకు మాత్రమే ప్రమాదం గాకుండా ఆ ప్రాంతానికి, మొత్తంగా ప్రపంచానికి కూడా పెను భారంగా పరిణమిస్తాయి. ప్రాంతీయ ప్రధాన శక్తుల చట్టబద్ధమైన భద్రతా ఆందోళనలను గౌరవించాలన్నది ప్రధానంగా నేర్చుకోవాల్సిన విలువైన మొదటి పాఠం. ఇతర దేశాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోకుండా సంయమనం పాటించాలన్నది రెండో పాఠం. ఇక చివరిది, తన మాతృభూమిని పరిరక్షించుకోవాలన్న చైనా కృతనిశ్చయాన్ని అమెరికా ఎన్నడూ తక్కువగా అంచనా వేయరాదు. ఇది అన్నింటికంటే ముఖ్యమైనది.

## మోసకారి మాటలు




నరేంద్ర మోడీ హయాంలో ప్రజల వాస్తవ ఆదాయం తగ్గిపోయింది. అంతేకాకుండా ఆయన హయాంలో నిత్యావసరాల ధరలు పెరుగుతూనే వున్నాయి. సామాన్యులు వినియోగించే వస్తువుల ధరలు, ముఖ్యంగా ఆహార పదార్థాల ధరలు ఇంత భారీ స్థాయిలో గతంలో ఎన్నడూ పెరగలేదు. ఒకవైపు వాస్తవ ఆదాయం తగ్గిపోతుంటే మరోవైపు జీవన వ్యయం పెరిగిపోతోంది. ఈ కాలంలో ధనవంతుల ఆదాయం, సంపద రాకెట్ వేగంతో పెరిగింది. నరేంద్ర మోడీ 2014 లోక్‌సభ ఎన్నికలకు ముందు అనేకానేక వాగ్దానాలు చేశారు. అప్పట్లో దేశంలో వున్న నిరుద్యోగుల సంఖ్యను అంచనావేసిన మోడీ...ఎన్నికల్లో గెలిస్తే ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు. హామీ ఇచ్చిన ప్రకారం ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు వచ్చినట్లయితే ఐదేళ్లలో దాదాపు నిరుద్యోగు లందరికీ ఉపాధి లభించి వుండేది. నిజానికి మోడీ ఆ ఐదేళ్ల తర్వాత రెండోసారి కూడా ప్రధాని అయ్యారు. మొత్తం తొమ్మిదేళ్లుగా ఆయన అధికారంలో ఉన్నారు. కానీ ఏడాదిలో కనీసం 2 లక్షల మంది నిరుద్యోగులకు కూడా ఉపాధి కల్పించలేకపోయారని గణాంకాలు చెబుతున్నాయి. ఫలితంగా దేశంలో నిరుద్యోగుల సంఖ్య లేదా నిరుద్యోగిత రేటు తగ్గకపోగా పెరిగిపోయింది. దేశంలో నిరుద్యోగం ఆయన అధికారంలోకి రాకముందు కంటే నేడు చాలా ఎక్కువగా వుంది. గత తొమ్మిది సంవత్సరాలలో, ఆయన కొత్త ఉద్యోగాలను సృష్టించడంలో విఫలమయ్యారు. పని చేసే వారి లేదా కొత్త ఉద్యోగాలు పొందిన వారి ఆదాయం/జీతం పెరగకపోగా చాలా సందర్భాలలో తగ్గింది. అంటే నరేంద్ర మోడీ హయాంలో ప్రజల వాస్తవ ఆదాయం తగ్గిపోయింది. అంతేకాకుండా ఆయన హయాంలో నిత్యావసరాల ధరలు పెరుగుతూనే వున్నాయి. సామాన్యులు వినియోగించే వస్తువుల ధరలు, ముఖ్యంగా ఆహార పదార్థాల ధరలు ఇంత భారీ స్థాయిలో గతంలో ఎన్నడూ పెరగలేదు. ఒకవైపు వాస్తవ ఆదాయం తగ్గిపోతుంటే మరోవైపు జీవన వ్యయం పెరిగిపోతోంది. ఉన్న చోట ఉపాధి దొరకక వలసలు పోవడం వల్ల దేశ ప్రజల జీవన ప్రమాణాలు క్షీణించాయి. ఈ కాలంలో ధనవంతుల ఆదాయం, సంపద రాకెట్ వేగంతో పెరిగింది. అందువల్ల, ప్రపంచంలోని మిలియనీర్లు, శత కోటీశ్వరుల జాబితాలో భారతీయ బిలియనీర్ల సంఖ్య పెరిగింది. మోడీ హయాంలో జరిగిన ఆర్థికాభివృద్ధి అంతటిని పారిశ్రామికవేత్తలు సొంతం చేసుకున్నారని అర్థమవుతోంది. ఇటువంటి కఠోర వాస్తవాల నడుమ నిలబడిన మోడీ....తను మూడోసారి ప్రధాని కావడం ద్వారా భారత్‌ను మూడవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతానని ప్రకటించారు. అంతేగాని, తాను మూడవసారి ప్రధాని అయితే సరుకుల ధరలు పెరగనివ్వబోమని మాత్రం చెప్పలేదు. కానీ 'దేశంలోని ఏ ఒక్క వ్యక్తిని కూడా ఖాళీగా కూర్చోనివ్వొద్దు' అన్నారు. ప్రతి ఒక్కరికీ పనిని కల్పించమన్నారు. ఆయన పూర్తి స్పృహతో ఆ మాట చెప్పలేదు. ఎందుకంటే ఆయన ఊహించిన మూడవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థలో నిరుద్యోగులకు, సామాన్యులకు ఒరిగేదేమీ ఉండదు. వారు ఎప్పటిలాగే అధిక ద్రవ్యోల్బణం, నిరుద్యోగం-తక్కువ ఆదాయాల వల్ల నలిగిపోతారు. అదానీ వంటి సంపన్నులు వెలిగిపోతారు. అయితే ప్రస్తుత స్థాయిలో ఆర్థిక వ్యవస్థ మూడవ అతి పెద్ద దేశంగా మారడానికి మోడీ అవసరం ఉండదు. యుపిఎ హయాంలో వృద్ధిరేటు సాధించిన వేగంతో కొనసాగి ఉంటే భారత్ ఇప్పటికే మూడవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగి ఉండేది. మోడీ అధికారంలోకి వచ్చాక దాన్ని సాధించడానికి బదులుగా ఆ విజయాన్ని కొద్ది సంవత్సరాలపాటు వెనక్కి నెట్టేశారు.

# ప్రజా సంక్షేమమే జగనన్న పాలసీ

## రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు



విజయవాడ ప్రజా పాలన ప్రతినిధి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు పరుస్తూ పేదలకు చేరువయ్యారని ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 62 వ డివిజన్ 271వ వార్డు సచివాలయ పరిధిలో శనివారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ అలంపూరు విజయలక్ష్మితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఎల్బీఎస్ నగర్లో విస్తృతంగా పర్యటించి 425 గడపలను సందర్శించారు. గత ప్రభుత్వానికి, వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి మధ్య గల వ్యత్యాసాన్ని ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. 2014 ఎన్నికల్లో వంద పేజీల మేనిఫెస్టో ఇచ్చిన చంద్రబాబు అందులో ఏ ఒక్కటి అమలు చేయలేదని మల్లాది విష్ణు పేర్కొన్నారు. తెలుగుదేశం పాలన అంతా హామీలతో సాగిందని 14 ఏళ్ల పాటు పాలించిన చంద్రబాబు దుర్మార్గపు పాలనను ప్రజలు తిరిగి కోరుకోవట్లేదని మల్లాది విష్ణు అన్నారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలపై ఆరా తీశారు. జగనన్న సురక్షలో ధ్రువీకరణ పత్రాలు అందుకున్న లబ్ధిదారులకు అర్హతను బట్టి ఆయా ప్రభుత్వ పథకాలకు నమోదు చేయించాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. అలాగే ఈ ప్రభుత్వంలో ప్రజాదరణ పొందుతున్న కార్యక్రమాలపై ప్రజలలో తప్పుడు సంకేతాలు పంపుతున్నారని ధ్వజమెత్తారు. పేదలకు ఇళ్ల నిర్మాణం, విదేశీ విద్యాదీవెన వంటి కార్యక్రమాలపై పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నాయని నిప్పులు చెరిగారు. ఇటువంటి కార్యక్రమాలను తమ ప్రభుత్వంలో ఎందుకు చేపట్టలేకపోయారో పచ్చ నేతలు సమాధానం చెప్పాలన్నారు. మరోవైపు వరద ప్రభావిత ప్రాంతాలలో సహాయక చర్యలపై సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎప్పటికప్పుడు ఆయా జిల్లాల కలెక్టర్లు, అధికారులను అప్రమత్తం చేస్తున్నారని మల్లాది విష్ణు అన్నారు. ముఖ్యమంత్రి దిశానిర్దేశంతో మంత్రులు, ఎమ్మెల్యేలు రాత్రనక, పగలనక సహాయక చర్యల్ని అధికారులు, ప్రభుత్వ యంత్రాంగంతో కలిసి దగ్గరుండి సమీక్షిస్తున్నారని తెలియజేశారు. కార్యక్రమంలో డీఈ(యూజీడీ వాటర్ సప్లై) రామకృష్ణ, ఆర్ఐ(సివిల్ సప్లై) శరత్, సీడీఓ జగదీశ్వరి, నాయకులు అలంపూర్ విజయ్, వీరబాబు, రామిరెడ్డి, మస్తాన్, హైమావతి, బోరా బుజ్జి, గ్రేసీ, బ్రహ్మేంద్ర, వెంకట్, పి.శ్రీనివాస్, సాంబయ్య, సుభాన్, రెడ్డెమ్మ, వీరంకి నాగేశ్వరరావు, మహేష్, శివపార్వతి, అన్ని శాఖల అధికారు లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రామచంద్రపురంలో మహాశక్తి చైతన్య యాత్ర

## మహాశక్తితో మహిళా అభ్యున్నతి జ్యోతుల నెహ్రూ



కిర్లంపూడి ప్రజాపాలన ప్రతినిధి :కాకినాడ జిల్లా కిర్లంపూడి జులై 29:తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మహానాడులో ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాల లో భాగంగా మహాశక్తి చైతన్య యాత్ర ప్రచార కార్యక్రమాన్ని కిర్లంపూడి మండలం రామచంద్ర పురం గ్రామంలో కిర్లంపూడి మండలం మాజీ ఎంపీపీ కంచుమర్తి రాఘవ రామలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ప్రారంభించారు. గ్రామంలో ప్రతి ఇంటికి టిడిపి మహిళా కార్యకర్తలు వెళ్లి భవిష్యత్తు గ్యారెంటీ మహాశక్తి పథకాల వివరాలను ప్రచారం చేశారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ కట్టెల పొయ్యతో ఆడపడుచుల కంట కన్నీరు రాకూడదనే నాడు దీపం పథకం ప్రారంభించి ప్రతీ ఇంట్లో చంద్రబాబునాయుడు వెలుగులు నింపారని అన్నారు. డ్వాక్రా ద్వారా మహిళలను మహారాణులుగా తీర్చిదిద్దిన ఘనత నారా చంద్ర బాబు నాయుడుదే అని నెహ్రూ తెలిపారు. రాష్ట్రంలో మహిళలకు రిజర్వేషన్లు, పురుషులు తో సమంగా ఆస్తి హక్కు కలిగించింది తెలుగుదేశం పార్టీయేనని నెహ్రూ అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక అమలు చేసే పథకాలను వివరించారు.

మహాశక్తి పథకం కింద...

ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్లు నిండిన మహిళలు - నెలకు రూ.1500ఏడాదికి రూ.18 వేలు, 5 ఏళ్లకు రూ.90 వేలుతల్లికి వందనం పథకం ఇంట్లో ఎంతమంది చదువుకుంటే అంతమందికి సంవత్సరానికి 15 వేల రూపాయలు అందిస్తుంద న్నారు. రైతులకు కౌలు రైతులకు సంవత్సరానికి వేల రూపాయలు అందిస్తుందని బీసీలకు అండగా బీసీల రక్షణ చట్టం తీసుకొస్తుందని మహిళా మూర్తులకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తుందని తెలియజేశారు. మహిళల అభివృద్ధి సంక్షేమ జరగాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని దానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, చదరం చంటి బాబు, పోతుల మోహనరావు, మారిశెట్టి భద్రం, జంపన సీతారామచంద్ర వర్మ, కాళ్ల దొంగబాబు, కుర్ల చినబాబు, తూము కుమార్, గుడాల రాంబాబు, గోడే బాల, దాపత్తి సీతారామయ్య, నకి రెడ్డి సూర్యవతి, ధర్మానంద కుమారి, గుమ్మల అనంతలక్ష్మి, రాపాక లక్ష్మి, ఏలాటి అమ్మాజీ, గెద్దాడ సత్యవేణి, చెక్క మరియా, తిప్పన సత్యవతి అధిక సంఖ్యలో మహిళలు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొహరం అనేది పండుగ కాదు దుఃఖ దినములు...

**కోనేరు సెంటర్ లో భారీగా చెస్ట్ బీటింగ్ చేసుకుంటున్న ముస్లిం సోదరులు...**

**కార్యక్రమంలో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు..**





మచిలీపట్నం జులై 29 ప్రజాపాలన :మహమ్మదీయుల ప్రధాన పర్వ దినాలలో మొహరం ముఖ్యమైనది. హసన్, హుస్సేన్ అనే ముస్లిం వీరుల స్మారకార్థం శోక తప్త హృదయాలతో జరుపు కునే కార్యక్రమమే పీర్ల పండుగ మొహర్రం. ముస్లిం పంచాంగ రీత్యా అరేబియాలో సంవత్సరం యొక్క మొదటి నెల మొహరం. మొహరం పండుగ, మొహరం నెల మొదటి తేదీ నుండి పదవ తేదీ వరకు జరుపుకునేవారు. మొహరం పండుగనే "పీర్ల పండుగ " అని కూడా అంటారు. పీర్ అంటే మహాత్ములు, ధర్మనిర్దేశకులు అని అర్థం. ధర్మ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన వీరులకు ప్రతీకగా హస్తాకృతి కలిగిన రూపాలను తయారు చేసి వాటిని అలంకరించి, ఊరేగించి, పూజించే వాటిని పీర్ల అని పిలుస్తారు. మొహరం' అంటే పండగ దినం కాదు. ఈ రోజు అమరవీరుల త్యాగాలను స్మరించడం. ఇస్లాం రాజ్యాధిపతి యాజిద్ సిద్ధాంతాన్ని ధిక్కరించి ఇస్లాంలో తన సిద్ధాంతాన్ని జోడించడంతో మహమ్మద్ ప్రవక్త మనవడు హాజరత్ ఇమామ్ హుసైన్ దాన్ని ఎదిరించారు. దీంతో కుటుంబ సభ్యులు 72 మంది అంతా యుద్ధ మైదానంలో నిలబడవలసి వచ్చింది. ఇది అరబ్బీ కేలండర్ యొక్క మొదటి నెల. మొహర్రం మాసం ఆరంభం రోజున ఇస్లామ్ నూతన సంవత్సరం ప్రారంభమవుతుంది. ప్రాచీన కాలంలో అరబ్బులు ( అరేబియాలోని యూదులు, క్రైస్తవులతో సహా ) ఈ కేలండర్ ను వాడేవారు. ప్రాచీనకాలంలో ఆషూరా దినం. అనగా మొహర్రం యొక్క పదవ తేదీని అనేక సాంప్రదాయక గుర్తుల కనుగుణంగా పర్వముగాను పండుగగానూ జరుపుకునేవారు. పద్నాలుగు శతాబ్దాల క్రితమే ప్రజాస్వామ్యం కోసం మానవ హక్కుల కోసం జరిగిన చరిత్రాత్మక పోరాటం 'మొహరం'. ఈ పేరు వినగానే పీర్లు, నిప్పుల గుండాలు, గుండెలు బాదుకుంటూ 'మాతం' చదవటాలు గుర్తుకొస్తాయి. మొహర్రం జరిగే పది రోజులు విషాద దినాలే కాని, ఎంత మాత్రం పర్వదినాలు కావు. ముస్లింలు పాల్గొని అమరవీరులకు హల్బిదా, హల్బిదా అంటూ గుండెలు బాదుకొని రక్తం చిందించే రోజు 'మొహరం'. దానిలో భాగంగా శనివారం శనివారం మచిలీపట్నంలోని కోనేరు సెంటర్లో పెద్ద ఎత్తున మత పెద్దల సమక్షంలో యా యాహుసేన్, యా అల్లా అంటూ బ్లడ్ లతో చెస్ట్ బీటింగ్ చేసుకున్నారు. దానితో రక్త మయం అయిన కోనేరు సెంటర్. ఈ కార్యక్రమంలో వారికి సహాయం గా వివిధ పార్టీల నాయకులు మెడికల్ క్యాంప్ లు, ఏర్పాటు చేయగా అంబులెన్స్ లు ఏర్పాటు చేశారు.

## అక్రమ రవాణా బాధితులని ఆదుకోవాలి



విజయవాడ, ప్రజా పాలన ప్రతినిధి జుల్కై 29: మానవ అక్రమ రవాణా మరియు వ్యాపార లైంగిక దోపిడికి గురైన బాధితులను పునరావాసం, సాధికారత పేరుతో జైళ్ళను తలపించే "షెల్టర్ హోమ్"ల్లో నెలలు, సంవత్సరాల తరబడి నిర్బంధించకుండా వారికి "కమ్యూనిటి ఆధారిత పునరావాసాన్ని" కల్పించి ఆర్థిక, సామాజిక సాధికారతను అందించాలని అక్రమ రవాణా బాధితుల రాష్ట్ర వేదిక "విముక్తి" అధ్యక్ష, కార్యదర్శులు అపూర్వ, పుష్ప రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు."ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం" పురస్కరించుకొని విముక్తి నాయకులు శనివారం స్థానిక ప్రెస్క్లబ్లో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది ఐక్యరాజ్య సమితి "అక్రమ రవాణా బాధితులు అందరిని, ఒక్కరిని కూడా ఒదలకుండా మద్దతు ఇవ్వాలి" అనే నినాదంతో ఈ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంను ప్రకటించాయని, ఈ సందర్భంగా అయినా బాధిత మహిళలు అందరికి కమ్యూనిటి ఆధారిత పునరావాసం కల్పించి, నష్టపరిహారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు విముక్తి నాయకులు తెల్పారు.అక్రమ రవాణా బాధిత మహిళలను పునరావాసం, కౌన్సిలింగ్ లేదా వృత్తి శిక్షణలు పేరుతో జైళ్ళను తలపించే షెల్టర్ హోమ్లలో నెలలు, సంవత్సరాలు నిర్బంధించి ఒక టైంటేబుల్ను అనుసరించాలని బాధితులు కోరుకోవడం లేదన్నారు. ఇందుకు ప్రతిగా బాధితుల హక్కులు గౌరవిస్తూ వారికి "కమ్యూనిటి ఆధారిత పునరావాసం" పాలసీని రాష్ట్ర ప్రభుత్వం రూపొందించాలని విముక్తి అధ్యక్షురాలు అపూర్వ కోరారు.విముక్తి రాష్ట్ర కార్యదర్శి పుష్పావతి మాట్లాడుతూ భారత దేశంలో ప్రస్తుతం ఉన్న అక్రమ రవాణా వ్యతిరేక విధానం, చట్టాలు "అక్రమ రవాణాకు గురైన బాధితులను రక్షించడం మరియు నేరస్థులను విచారించడం పైనే దృష్టిపెడుతుంది గాని, బాధితుల రక్షణ, వివక్షత, బాధితుల పునరావాసం, నష్ట పరిహారం అందించడంపై దృష్టి పెట్టడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికి అయినా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అక్రమ రవాణా బాధిత మహిళల కోసం "కమ్యూనిటి ఆధారిత పునరావాసం" పాలసి రూపొందించి గ్రామస్థాయి సచివాలయాల ద్వారా అవి అమలు చేయాలని విముక్తి సభ్యులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు.ఈ సమావేశంలో విముక్తి నాయకులు బాజీవలి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## వేటపాలెం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం



చీరాల, జూలై 29, ప్రజాపాలన : వేటపాలెం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో, చీరాల మండలం, జాండ్రపేట శివాలయంలో 65 మంది పేదలకు, శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సంవత్సరం పాటు అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగిస్తామని, వేటపాలెం రోటరీ క్లబ్ ప్రతి నిధులు తెలిపారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి ఏవి సురేష్, క్లబ్ సభ్యులు శివరామకృష్ణ, ఖదీర్ భాష, గుత్తి పరంజ్యోతి, రోహిణి కుమా ర్, సీతారామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆగష్టు 25లోపు పులిగడ్డ ఆక్విడెక్ట్ మరమ్మత్తులు పూర్తి చేయాలి: మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్



అవనిగడ్డ జులై 29 ప్రజాపాలన :ఆగష్టు 25లోపు పులిగడ్డ ఆక్విడెక్ట్ మరమ్మత్తులు పూర్తి చేయాలని మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్ అల్టిమేటం జారీ చేశారు. పులిగడ్డ అక్విడెక్ట్ దుస్థితిని బుద్ధప్రసాద్ శనివారం పరిశీలించారు. వైసీపీ పాలనలో ఇరిగేషన్ రంగం కకావికలమైందన్నారు. ఆక్విడెక్టు అభివృద్ధిపై జగన్ దృష్టి సారించలేదన్నారు. ఎన్నో విజ్ఞప్తులతో ఇటీవల మరమ్మత్తులకు రూ.58 లక్షలు ఇచ్చారనీ, మరమ్మత్తులు ఒప్పుకున్న కాంట్రాక్టర్ గ్రీజు రాసి వెళ్ళిపోయాడన్నారు. కాంట్రాక్టర్ ఎమ్మెల్యే బినామీ కావటంతో అధికారులు అడిగే పరిస్థితి లేదన్నారు. మూడు మండలాల కల్పతరువు ఆక్విడెక్టును వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. ఆక్విడెక్ట్ పరిస్థితి దారుణంగా ఉందని బుద్ధప్రసాద్ అన్నారు. రెయిలింగ్ ఊడిపోతోందనీ, చప్టాలు కూలిపోయాయన్నారు. రోడ్డుపైన గుంటలు పడ్డాయనీ, రెగ్యులేటర్ లాకులు ధ్వంసమయ్యాయన్నారు. తక్షణమే మారమ్మత్తులు చేయకపోతే వేలాది రైతులతో ఉద్యమిస్తామని స్పష్టం చేశారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే వర్షాలకు నీట మునిగిన పంట పొలాలు...: కొల్లు, కొనకళ్ళ



మచిలీపట్నం జులై 29 ప్రజాపాలన : ఇటీవల మచిలీపట్నం నియోజకవర్గం పరిధిలోని సీతారాంపురంలోని అకాల వర్షాలకు నీట మునిగిన పంట పొలాలను కొల్లు రవీంద్ర, కొనకళ్ళ నారాయణరావు పరిశీలించారు. అనంతరం కొనకళ్ళ నారాయణరావు,కొల్లు రవీంద్ర, మాట్లాడుతూ...ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే పంట పొలాలు నీట మునిగిపోయాయి.. సమయానికి పూడిక తిత తీసి ఉంటే ఈ విధంగా జరిగిందేది కాదు.నాలుగున్నర సంవత్సరాల నుంచి వైసిపి నాయకులకు కళ్ళు కనిపించడం లేదా అని ప్రశ్నించారు.నాలుగున్నర సంవత్సరాలుగా చెంచాడు మట్టి తీసి తియ్యకుండా, ఎక్కడ కమిషన్లు వస్తాయా ఎప్పుడు దండుకుందామా నీ ఆలోచన తప్ప రైతుల కోసం ఏనాడైనా ఆలోచించారా.స్థానిక మాజీ మంత్రి పేర్ని నాని ఇక్కడ శాంతం గాలికి వదిలేసి ఎక్కడ ఆస్తులు కొల్లగొట్టాలి అక్రమాస్తులను ఎట్లా సంపాదించాలని ఆలోచనలో పడ్డారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పరిశీలకులు లుక్కా సాయి రామ్ గౌడ్ ,జిల్లా రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ, జిల్లా కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్, కుంచె నాని,లంకే శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్లో సంఘటనపై కేంద్రం చర్యలు తీసుకోవాలని శాంతి ర్యాలీ




గుడివాడ : మణిపూర్లో జరుగుతున్న అల్లర్లను అరికట్టి శాంతిభద్రతలు నెలకొనెల కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ దళిత సంఘలు, వామపక్షా నాయకలు, వివిధ పార్టీల నాయకులు, పాస్టర్లు, ముస్లీం నాయకలు, శాంతి ర్యాలీని నిర్వహించారు. శనివారం దళిత నాయకలు పొంగులేటి జయరాజు, కంచర్ల సుధాకార్ల ఆధ్వర్యంలో స్థానిక కొతిబోమ్మ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి శాంతి ర్యాలీ బసుస్టాండు, నెహ్రుచౌక్ల మీదుగా ఆర్డివో కార్యాలయం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మణిపూర్లో క్రిస్టియన్ మైనారిటీ వర్గాలకు చెందిన కుకీ తెగల వారిపై ప్రత్యర్థులు చేస్తున్న మారణ కాండపై కేంద్ర, మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలను నగ్నంగా ఊరేగించడం, పాశవికంగా అఘాయిత్యాలకు పాల్పడటం యావత్ భారతదేశం సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆటవిక చర్యలకు దిగుతున్న వారిని తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వామపక్షా నాయకలు గూడపాటి ప్రకాష్బాబు, ఆర్సిపి రెడ్డి, టిడిపి నాయకులు వాసే మురళీ, గుత్తా చంటి, బియస్పి నాయకలు దారం కరుణకర్, దళిత నాయకలు, తదితరులు పాల్గొన్నారు.

# వరద విపత్తును ఎదుర్కొనేందుకు సర్వం సిద్ధం: కలెక్టర్ పి. ప్రశాంతి



నరసాపురం, జూలై 29 (ప్రజాపాలన ప్రతినిధి) :గోదావరి పరివాహక, తీరప్రాంత గ్రామాల ప్రజలు పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి కోరారు. శనివారం పట్టణ పరిధిలోని లాకులు, నరసాపురం మండలం ధర్భరేవు డ్రైన్, వేములదీవి నల్లిక్రిక్, బియ్యపుతిప్ప తదితర ప్రాంతాలను, గోదావరి వరద ఉధృతిని జిల్లా కలెక్టరు పి ప్రశాంతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామానికి ప్రత్యేక అధికారితో పాటు సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు క్షేత్రస్థాయిలోనే ఉండి సహాయ కార్యక్రమాలు అందించడానికి అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. గర్భిణీ స్త్రీలు ఎవరికైనా డెలివరీతేది దగ్గరపడిన వారు, బాలింతలు, దీర్ఘకాలిక వ్యాధులతో విశ్రాంతి తీసుకున్న వారిని స్థానిక ప్రభుత్వాసుపత్రిలో చేర్చడానికి అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. మత్స్యకారులు వేటకు వెళ్లకుండా అన్ని చర్యలు తీసుకున్నామని, వేటకు వెళ్ళ కుండా గోదావరి పరివాహక ప్రాంతాలలో పోలీసు బందోబస్తు పహారా చేస్తున్నామని పడవలు, వలలు భద్రపరిచే విధంగా చర్యలతో పాటు మత్స్య సంపదను మార్కెట్టుకు తరలించి విక్రయించుకునే ఏర్పాట్లు చెయ్యాలని మత్స్యశాఖ అధికారులను ఆదేశించారు. గోదావరి ఏటి గట్లును నిరంతరం పర్య వేక్షించాలని, బలహీనంగా ఉన్నట్లయితే యుద్ధ ప్రాదిపదికన రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఇసుక బస్తాలు సిద్ధంచేసుకుని పాయింట్ల వారీగా నిల్వలు పెట్టుకోవాలన్నారు. ఎటువంటి విపత్తు పరిస్థితినైనా ఎదుర్కొ నేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పుకార్లు, వదంతులు నమ్మవద్దని అధికారులు సూచన సలహాలు పాటించాలని ప్రజలకు కలెక్టరు విజ్ఞప్తి చేశారు. శిధిలావస్థలో ఉన్న ప్రవేటు, ప్రభుత్వ భవనాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని గోదావరిలో నాటు పడవల రాకపోకలు జరగకుండా, పరివాహక ప్రాంతాల్లో ఎవ్వరూ సంచరించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. వరద ముంపు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలలో అన్నిరకాలు మందులతోపాటు, పాముకాటు విరుగుడు మందును ఉంచి నిరంతరాయంగా పనిచేయాలన్నారు. మండల కేంద్రంలో కంట్రోల్ రూములు 24 గంటలూ పనిచేయాలని ముంపు ప్రాంతాల ప్రజలకు అవసరమైన త్రాగునీరు అందించేందుకు మంచినీళ్ల ప్యాకెట్లను అందుబాటులో ఉంచామని అన్నారు. తుఫాన్ రక్షిత భవనాలలో అన్ని ఏర్పాట్లు సిద్ధంచేశామని లోతట్టు, తీరప్రాంత ప్రజలు పునరావాస కేంద్రాలకు రావాలని జిల్లా కలెక్టరు కోరారు. విద్యుత్, రక్షిత మంచినీటి సరఫరాకు అంతరాయం కలగకుండా, అంటు వ్యాధులు ప్రబలకుండా గట్టి చర్యలు తీసుకోవాలని కలెక్టరు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఎం. సూర్యతేజ, జిల్లా నీటిపారుదలశాఖ అధికారి పి. సుబ్రహ్మణ్యేశ్వరరావు, తహశీల్దారు ఎస్.ఎం ఫాజిల్, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆరేళ్ల పాప మిస్సింగ్ కేసును నిమిషాలలో చేదించిన జగ్గంపేట పోలీసులు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం జగ్గంపేట గ్రామంలోని పద్మనాభ నగర్ కాలనీకి చెందిన రేష్మిత శ్రీదేవి అనే ఆరు సంవత్సరాల పాప ఆడుకోవడానికి వెళ్లి కనిపించకపోవడంతో కంగారుపడిన పాప బాబాయ్ గంగాధర్ 100 కాల్ నెంబర్కు ఫోన్ చేశారు. కాకినాడ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు పెద్దాపురం డి.ఎస్.పి శ్రీమతి లతా కుమారి, జగ్గంపేట సిఐబి సూర్య అప్పారావు గారి ఉత్తర్వుల ప్రకారం జగ్గంపేట ఎస్సై సిహెచ్ విద్యాసాగర్, హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ, కానిస్టేబుల్ బంగార్రాజు పద్మనాభ నగర్ కాలనీకి వెళ్లి జల్లేడు పట్టారు. అయితే పాప మిస్ అయిన ఐదు నిమిషాల వ్యవస్థలో పోలీసులు ఆచూకీ కనుక్కున్నారు. దీంతో పాప కుటుంబీకులు ఊపిరి పీల్చుకున్నారు. ఎస్సై విద్యాసాగర్ పాపను ఎత్తుకొని తినుబండారాలు కొని ఇచ్చి, కుటుంబీకులకు అప్పగించారు. పోలీస్ సేవలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## పేకాట శిబిరంపై పోలీసులు దాడి.. ఆరుగురు వ్యక్తులు అరెస్టు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామ శివారుణ రహస్యంగా పేకాట నిర్వహిస్తున్నట్లు జగ్గంపేట ఎస్సై సిహెచ్ విద్యాసాగర్ కు వచ్చిన సమాచారం మేరకు ఎస్సై విద్యాసాగర్ తమ సిబ్బందితో దాడులు నిర్వహించారు. శనివారం నిర్వహించిన ఈ దాడుల్లో ఆరుగురు వ్యక్తులు అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుంచి 3800 రూపాయల నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరచడం జరుగుతుందన్నారు.

## నల్ల బెల్లం స్వాధీనం నాటు సారా కేసులో ముగ్గురు అరెస్టు



గోకవరం జూలై 29 ప్రజా పాలన: ఎస్ఈబీ అడిషనల్ సూపరెండెంట్ పి సోమశేఖర్ ఆదేశాల మేరకు కోరుకొండ ఎస్ఈబి ఇన్స్పెక్టర్ గోకవరం గ్రామ శివారులో ఎస్ఈబీ దాడిల్లో. 600 లీటర్ల పులిసిన బెల్లం ఊటలు ధ్వంసం చేశారు. 20 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. సారా తయారు చేస్తున్న కాంద్రేగుల రాము అరెస్ట్ చేశారు. ఈ కేసులో సారా తయారీదారులకు నల్ల బెల్లం సరఫరా చేస్తున్న ముప్పిడి నాగేశ్వరరావు . నాయుడు రాజశేఖర్ అనే ఇరువురిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి కొత్తపల్లి బెల్లం గోడౌన్ పై తనిఖీ నిర్వహించగా. నాటు సారా తయారీకి అక్రమంగా నిల్వ ఉంచిన 2450 కేజీల నల్ల బెల్లం స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఎస్ఈ బి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి సత్యనారాయణ, ఎస్సై టి నిరంజన్ రావు , హెడ్ కానిస్టేబుల్ శివకుమార్, నాగేంద్ర కుమార్, గౌస్ ఈ దాడిలో పాల్గొన్నారు.

## ఇవి జగనన్న కాలనీలు కాదు.. జగనన్న సాగర్లు

### మచిలీపట్నం నియోజకవర్గం ఇంచార్జ్ బండి రామకృష్ణ




మచిలీపట్నం టౌన్ జులై 29 ప్రజాపాలన :జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఫెయిల్యూర్ ఆఫ్ జగనన్న కాలనీ కార్యక్రమంలో భాగంగా మచిలీపట్నం నియోజకవర్గ ఇన్చార్జి బండి రామకృష్ణ ఆధ్వర్యంలో కృష్ణా జిల్లాలో అతిపెద్ద లేఔట్ మచిలీపట్నం కరగ్రహారంలో 13వేల ఇళ్ల ఫ్లాట్లను రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుపుతామన్న కాలనీ వాస్తవ పరిస్థితులు తెలిసే విధంగా పడవలో ప్రయాణం చేసి వాటి యొక్క దురస్థితిని తెలియజేసే విధంగా నిరసన వ్యక్తం చేసిన మచిలీపట్నం నియోజకవర్గం ఇంచార్జ్ బండి రామకృష్ణ , మచిలీపట్నం జనసేన నాయకులు కొట్టే వెంకటరావుగారు, వివిధ డివిజన్లో ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు. మచిలీపట్నం నియోజకవర్గం ఇంచార్జ్ బండి రామకృష్ణ మాట్లాడుతూ ఈ ప్రభుత్వానికి పేదల పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏమిటో వాళ్లు చేసే పనుల్లోనే కళ్లకు కట్టినట్టు కనబడుతుంది రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా మచిలీపట్నం జగనన్న కాలనీ మారుస్తాం అన్న పేర్ని నాని మాటలు ఇప్పుడు ఏమయ్యాయి ప్రజలు నివసించడానికి నాణ్యమైన స్థలాలు మచిలీపట్నం చుట్టుపక్కల ఎన్నో ఉన్నప్పటికీ లోతట్టు ప్రాంతాలైన కరగ్రహారం లోనే ఇవ్వడానికి గల కారణం ఏమిటో ప్రజలకు చెప్పాలి పేదలు ఎన్నో కలలతో నిర్మించుకుందాం అన్న ఇళ్లకు 48 గజాలు కేటాయించడం, అనేది జనసేన పార్టీ తరపున




ఖండిస్తున్నాం వారికి కనీసం 100 గజాలు స్థలాన్ని కేటాయించినట్లయితే పేదలకు సొంతింటి కల నెరవేరిది ఎటువంటి మౌలిక వసతులు లేకుండా ప్రజలకు మేము మీకు పట్టాలు ఇచ్చాం వెళ్లి ఇల్లు కట్టుకోండి లేదంటే వెనక్కి తీసుకుంటామని అధికారులు మాట్లాడుతుంటే పేదవాడి పైన అధిక భారాన్ని మోపుతున్నట్టే, మచిలీపట్నం జనసేన పార్టీ తరపున పేదల పక్షాన నిలబడి తగిన న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని బండి రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వంపుగడవాలా చౌదరి , జనసేన నాయకులు కొట్టే వెంకట్రావు , మండల అధ్యక్షులు గల్లా తిమోతి,నరేష్,కొండ ,కర్రి మహేష్, మణిబాబు, ఎండి భాష తోట భాస్కరరావు,తోట రాజేష్,శివ ,బండి కరుణాకర్,కోళ్లపల్లి గణేష్,వడ్డీ చిరంజీవి, చలమలశెట్టి రమేష్,పవన్,వీర మహిళలు,పినిశెట్టి కుమారి,ఎరువు హేమశ్రీ,మానేపల్లి ఉషారాణి, మరియు ఇతర జనసేన నాయకులు పాల్గొన్నారు.

## శరవేగంగా మచిలీపట్నం పోర్టు పనులు: జిల్లా కలెక్టర్ రాజాబాబు

మచిలీపట్నం కలెక్టరేట్ జులై 29 ప్రజాపాలన :మచిలీపట్నం పోర్టు అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని, వివిధ పనులకు నిర్దేశించిన టైం లిమిట్ లో పనులు పురోగతిలో ఉన్నాయని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్ రెడ్డి తమ క్యాంపు కార్యాలయం నుండి శనివారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రాష్ట్రంలో పోర్టు అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ తమ బంగ్లా నుండి పోర్టు, రెవిన్యూ అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని మచిలీపట్నం పోర్టు అభివృద్ధి పనుల పురోగతి సిఎస్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ రైల్ రోడ్ కనెక్టివిటీ సంబంధించి మూడు దశల్లో చేపట్టే రహదారి అభివృద్ధి పనులకు సంబంధించి మొదటి దశలో బీచ్ రోడ్డు నుండి బ్రేక్ వాటర్ వరకు మెటీరియల్ తరలించుటకు తాత్కాలిక రహదారి పనులు పూర్తయ్యాయని, ఈ రహదారి శాశ్వత అభివృద్ధి పనులు వెంటనే మొదలు పెట్టాలని, రెండవ, మూడవ దశల్లో రహదారి అభివృద్ధి పనులకు సంబంధించి భూ సేకరణ పనులు వేగవంతం గావించాలని అధికారులను ఆదేశించారు. సౌత్ బ్రేక్ వాటర్ పనులు 280 మీటర్ల వరకు పూర్తికాగా, నార్త్ బ్రేక్ వాటర్ పనులు వేగవంతం గావించాలన్నారు. టర్నింగ్ సర్కిల్ ఏరియా వద్ద ల్యాండ్ సైడ్ డ్రెడ్ జింగ్ పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. డిఆర్ఓ ఎం వెంకటేశ్వర్లు, ఆర్డిఓ ఐ కిషోర్, మచిలీపట్నం పోర్టు డెవలప్మెంట్ కార్పొరేషన్ ఈడీ విద్యాశంకర్, ఏ .ఈ. కే మహేష్, కలెక్టరేట్ సూపర్నెంట్ రాధిక, తాసిల్దారు శ్రీవిద్య వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

## నిరాధార వార్తలను ప్రచురించడం ప్రసారం చేయడం జర్నలిస్టు విలువలకు వ్యతిరేకం




విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి జూలై 29 : నిరాధార వార్తలను ప్రచురించడం ప్రసారం చేయడం జర్నలిస్టు విలువలకు వ్యతిరేకమని సి.ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు అన్నారు. సి.ఆర్. మీడియా అకాడమీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఆన్ లైన్ అవగాహన సదస్సు లో జర్నలిజం డిప్లమో విద్యార్థులను, వర్కింగ్ జర్నలిస్టుల్ని ఉద్దేశించి "వార్తా రాచన – నిజ నిర్ధారణ ", అంశం పై సీనియర్ జర్నలిస్టు, యూనిసెఫ్ మీడియా అవార్డు గ్రహీత ఉడుముల సుధాకర రెడ్డి ప్రసంగానికి ముందు ఆన్ లైన్ అవగాహన సదస్సు కు అధ్యక్షత వహించి ఆయన మాట్లాడారు. ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు కొన్ని పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా చానెళ్లు పాఠశాలలో గొడుగులతో విద్యార్థుల ఫోటోలు, వీడియోలు తీసి, వర్షానికి తడిసి పోతున్నట్లు వార్తా కథనాలను ప్రచురించడం,ప్రసారం చేయడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే పాఠశాలను అధికారులు సందర్శించి దానిని "ఫేక్ న్యూస్" గా నిర్ధారించి చట్ట పరమైన చర్యలకు ఉపక్రమించారన్నారు. ఒక పక్క ప్రభుత్వం పాఠశాలలమౌలిక సదుపాయాల అభివృద్ధికి దశలవారీగా పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తోన్న సంగతి తెల్సినా, ఇలా వ్యవహరించడం సమంజసం కాదన్నారు. ఇలా కొన్ని పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా చానెళ్లు వ్యవహరించడం రాష్ట్రం లో సర్వ సాధారణమైపోవడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల వృత్తి ప్రమాణాలు, నైపుణ్యం పెంచడం మీడియా అకాడమీ బాధ్యత అని, అందుకే "వార్తా రాచన – నిజ నిర్ధారణ ", అంశం పై సీనియర్ జర్నలిస్టు, యూనిసెఫ్ మీడియా అవార్డు గ్రహీత ఉడుముల సుధాకర రెడ్డి ప్రసంగం ఏర్పాటు చేశామని ఆయన తమ అధ్యక్షుని తొలి పలుకుల్లో పేర్కొన్నారు.

## అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకోవాలి



పెడన జులై 29 ప్రజాపాలన : పెడన నియోజకవర్గం బంటుమిల్లి మండలం బర్రిపాడు, కంచడం గ్రామాల్లో భారీ వర్షాలకు మునిగిన పంట పొలాలను పరిశీలిస్తున్న పెడన నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ శ్రీ- కాగిత కృష్ణ ప్రసాద్ మునిగిపోయిన పంట పొలాల్లో నీరు పోయేందుకు సంబంధిత శాఖ అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ పర్యటన కార్యక్రమంలో జడ్పిటిసి మెంబర్ అర్జ వెంకట నగేష్ , బంటుమిల్లి మండలం ప్రధాన కార్యదర్శి బొర్ర కాశీ , కంచడం గ్రామం మాజీ సర్పంచ్ గంధం సత్యనారాయణ ,గుడిసేవ శ్రీరామ్ మూర్తి , బండారి కృష్ణమోహన్ , బర్రిపాడు సర్పంచ్ పామర్తి వెంకటేశ్వరరావు , పర్ణం సూరి ప్రకాష్ , వంక రోశయ్య , జోగి కోటేశ్వరరావు , జోగి గౌరీ శంకర్ , సింగంశెట్టి శ్రీను , భూపతి రమేష్ , పెందూరు కొండా , జొన్నలగడ్డ కొండా , సన్నాల ప్రసాద్ , గాంధీ , టిడిపి నాయకులు, కార్యకర్తల, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలు పరిశీలించిన జనసేన నాయకులు

### మీడియాతో జనసేన మాచర్ల నియోజకవర్గ నాయకులు రామాంజనేయులు



కారంపూడి.. జులై29..ప్రజాపాలన.. ప్రతినిధి :జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని కారంపూడి మండలం ఒప్పిచర్ల గ్రామంలో గల జగనన్న కాలనీ నీ జనసేన నాయకులు రామాంజనేయుల బృందం పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇవి జగనన్న కాలనీలా లేక డంపింగ్ యార్డ్ ల అనేది అర్థం కావటం లేదని పేదలకు వైఎస్ఆర్ ప్రభుత్వం స్థలాలు ఇచ్చి సదరు స్థలాల్లో పేదలకు ఇల్లు నిర్మించకుండా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఆయన అన్నారు జగనన్న కాలనీలో ఏమాత్రం అభివృద్ధి లేదని పిచ్చి మొక్కలు మొలసి డంపింగ్ యాడ్ లను తలపిస్తుందని ఆయన అన్నారు పేదలకు ఇళ్ల స్థలం ఇచ్చాం కట్టించి ఇస్తాం అని మాట చెప్పిన వైసీపీ నాయకులు పేదలకు ఇల్లు కట్టకుండా ఎందుకు మౌనం వహిస్తున్నారు పేద ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు జగనన్న కాలనీలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కేసనపల్లి కృష్ణ బాబు అన్నారు పేద ప్రజలకు కేటాయించిన స్థలాల్లో పేద వర్గాలకు గృహాలు నిర్మించి జగన్ ప్రభుత్వం పేదల సొంతింటి కల సహకారానికి కృషి చేయాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకుడు కామేపల్లి ఏడుకొండలు కూరాకుల కోటేశ్వరరావు మరియు జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల మేలు కోరే ముఖ్యమంత్రి జగనన్న: ఒమ్మి రఘురామ్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :పేదల ముఖ్యమంత్రి గా జగనన్న చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని, పేద ప్రజల మేలు కోరి ఎన్నో సంక్షేమ పథకాలు నేరుగా వారి బ్యాంక్ ఖాతాలో డబ్బులు జమ చేస్తూ ప్రజల హృదయాలలో చెరగని ముద్రవేసుకున్నారని వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామచంద్రాపురం పార్టీ పరిశీలకులు ఒమ్మి రఘురామ్ అన్నారు. ఈరోజు జగ్గంపేట లో నూతనంగా ప్రభుత్వం మంజూరు చేసిన రైసు కార్డులు ఈరోజు వారి ఇంటికి వెళ్ళి పంపిణీ చేశారు. ఈ రేషన్ కార్డుల పంపిణీ దారులకు అర్హతను బట్టి అందవలసిన పథకాలు ఇక మీద అందుతాయన్నారు. ఈ సందర్భముగా రఘురామ్ జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వ పనితీరు వివరించారు, గతంలో లబ్ధిదారులను జన్మ భూమి కమిటీలు ఎంపిక చేస్తే ఈరోజు లబ్ధిదారులను పారదర్శకంగా అర్హత ఆధారంగా సచివాలయంలో ఉద్యోగులు వాలంటీర్లు ఎంపిక చేస్తున్నారని అన్నారు. కుల, మత, పార్టీ, ప్రాంతాల కతీతంగా ఈరోజు పాలన జరుగుతుందన్నారు. జగనన్న ప్రభుత్వం లో గొప్పతనం ఏంటంటే అర్హత ఉంటే ఏ ఒక్కరూ పథకం అందకుండా ఆపలేరని, అర్హతలేని ఏ ఒక్కరికీ పథకం ఇవ్వలేరని అన్నారు. అవినీతి రహిత పాలన రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతుందని మళ్లీ జగన్ ముఖ్యమంత్రి అవడం ఖాయమన్నారు. రైసు కార్డులు పంపిణీ చేసిన లబ్ధిదారులలో వాసంశెట్టి రాజేశ్వరి,పతోజు ఎల్లయ్యమ్మ,అందే కుమారి,కొర్ల సునీత లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు గొల్లపల్లి శ్రీను,చెరుకూరి జయరాజు,కిలపర్తి వీరబాబు, నీలపల్లి అప్పారావు,పచ్చిపులుసు వీరబాబు, దత్తి శ్రీనివాసు,దొర సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు

## ఉత్తరాంధ్ర ద్రోహి జగన్..: తోట సీతారామలక్ష్మి

భీమవరం, జూలై 29 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉత్తరాంధ్ర జిల్లాలలో అనేక ప్రాజెక్టుల నిర్మాణాలకి రూ. 21,442 కోట్ల రూపాయలు ఖర్చుచేయగా ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ తన నాలుగేళ్ల పాలనలో కేవలం 4,375 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చుచేసి ప్రాజెక్టుల నిర్మాణాల్ని పూర్తి చేయలేక పోయారని పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్చార్జ్ తోట సీతారామలక్ష్మి విమర్శించారు. ఉత్తర ఆంధ్రలో వైసీపీ నాయకులు దోచేసిన 40 వేల కోట్ల రూపాయలతో అన్ని ప్రాజెక్టులను పూర్తి చేయవచ్చని ఆమె అన్నారు. ఉత్తర ఆంధ్రాలోని వంశధార, నాగావళితో గోదావరి, కృష్ణ, పెన్నా నదులతో రాష్ట్రంలోని మొత్తం 69 నదులను అనుసంధానం చేయగలిగితే దక్షిణ భారతదేశంలో మన రాష్ట్రం అగ్రస్థానంలో నిలుస్తుందని అన్నారు. ఉత్తరాంధ్రను అభివృద్ధి చేస్తామన్న వైసీపీ ప్రభుత్వం విశాఖలోని ఋషికొండకు గుండు కొట్టి అధికార దౌర్జన్యాలతో విశాఖపట్నం ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆమె విమర్శించారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుందని ఉత్తరాంధ్ర ప్రజలు ఎన్నికల కోసం వేచి చూస్తున్నారని వచ్చే ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులను చిత్తుగా ఓడించనున్నారని సీతారామలక్ష్మి తెలిపారు.



## జగనన్న కాలనీ ఇల్లు నిర్మాణం ఘరానా మోసం



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి జూలై 29: జనసేన పార్టీ భీమిలి నియోజకవర్గంలో ఆనందపురంమండలం తంగుడుపల్లి గ్రామంలో జగనన్న కాలనీ ఇల్లు నిర్మాణ ప్రక్రియలో భాగంగా జరిగిన ఘరానా మోసాన్ని ప్రజలకు, ప్రభుత్వాలకు తెలియజేసే విధంగా భీమిలి జనసేనపార్టీ ఇంచార్జ్ సందీప్ పంచకర్ల, ఉత్తర నియోజకవర్గం ఇంచార్జ్ పసుపులేటి ఉష కిరణ్ లు పేర్కొన్నారు. ఈ సందర్బంగా వారు జగనన్న లేవుట్ లను శనివారం పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ పేదలు పేరుతో ఏర్పాటు చేసిన లేవుట్ లో తీవ్ర అన్యాయం చేస్తున్నారని న్నారు. ఆ లేవుట్ లో కనీస మోలిక వసుతులు లేకుండా ఇల్లు నిర్మాణం చేపడుతున్నారని రాబోయే రోజుల్లో ఎటువంటి ప్రమాదం జరిగితే ఎవ్వరు బాధ్యతలు ని నిలదీశారు. తంగుడు బిల్లీ లేవుట్ లో బెస్మెంట్ నిర్మాణం లో నాణ్యత లోపం తో ఇల్లు నిర్మాణం చేపట్టి మధ్యలో వదిలేసి అభిద్దిదారులు ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొన్నారు. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జగనన్న లేవుట్ లను పరిశీలించి హేష్ ట్యాగ్ ద్వారా వివరిస్తునట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో చంద్రరావు, బి. వి. కృష్ణయ్య, శాఖరి శీను బాబు, రాజు నవిరి, కిరణ్ గుడివాడ, దుక్క వెంకంట్, సంతోష్, నానాజీ, నాయుడు, సతీష్, జనసైనికులు పాల్గొని జగన్ ఘరానా మోసాన్ని తెలియజేసారు.

## చెరువును తలపిస్తున్న జగనన్న కాలనీ




నరసాపురం, జూలై 29 (ప్రజాపాలన ప్రతినిధి) : రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న జగనన్న కాలనీలను పార్టీ నాయకులు, కార్యకర్తలు సందర్శించి కాలనీలలో నెలకొని ఉన్న లోపాలను బట్టబయలు చేయాలని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపుమేరకు నియోజవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో నరసాపురం మండలం రుస్తుంబాద గ్రామ పంచాయితీ మంగళగుంట పాలెంలోని జగనన్న కాలనీలను జనసేన పార్టీ నాయకులు, జన సైనికులు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణం బేస్మెంట్ స్థాయిని దాటని పరిస్థితి నెలకొని ఉ ందని భూమిని పూర్తిస్థాయిలో పూడ్చని కారణంగా కురిసిన కొద్ది పాటి వర్షానికే ఆప్రాంతం మొత్తం ముంపుకు గురై చెరువుల్లా మారాయని ఈ పరిస్థితుల్లో లబ్ధిదారులు ఏ విధంగా గృహ నిర్మాణాలు చేపట్టాలని వారు ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా జగనన్న కాలనీలలో సకల సౌకర్యాలు కల్పించామని ప్రభుత్వం చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలకు తెలియజేసేందుకే జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని దీనిపై ప్రభుత్వం తక్షణమే స్పందించి తగుచర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఆకన చంద్రశేఖర్, వాతాడి కనకరాజు, బందెల రవీంద్ర, ఆకుల వెంకటస్వామి, గంటా కృష్ణ, వాతాడి రమేష్, బందెల ఎలేషా ,భారతి సురేష్, బళ్ల హనుమంతు, కొల్లు జయరాజు, ఇంటి మురళి, పోలిశెట్టి సాంబ, గణేశ్న శ్రీరామ్, దూసనపూడి సత్యనారాయణ, మాదుం వాసు, కేదాసు బాలాజీ, వల్లభరెడ్డి రామకోటి తదితరులు పాల్గొన్నారు.

# నరసరావుపేట పట్టణంలో ఉత్సాహంగా సాగుతున్న మహా శక్తి కార్యక్రమం

**మ్యానిఫెస్టోను విస్తృత ప్రచారం చేస్తున్న తెలుగు మహిళలు**

**మహిళా సాధికారత తెలుగుదేశంతోనే సాధ్యం**

**టీడీపీ మ్యానిఫెస్టోలో మహిళా సంక్షేమానికే అగ్ర తాంబూలం**

**వంచించిన జగన్ ను తరిమేద్దాం...సంక్షేమ సారథి చంద్రన్నకు ఓటేసి గెలిపిద్దాం**



పల్నాడు జిల్లా. నరసరావుపేట .జూలై 29 (ప్రజాపాలన ప్రతినిధి): నరసరావుపేట పట్టణంలో నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు ఆదేశాలతో 05 మరియు 25 వ వార్డులో తెలుగు మహిళల ఆధ్వర్యంలో మహాశక్తి కార్యక్రమం పేరుతో ప్రచారం నిర్వహించారు. వార్డులోని ఇంటింటికి తిరుగుతూ మ్యానిఫెస్టో కరవత్రాలను ప్రజలకు పంచుతూ జగన్ రెడ్డి మహిళలకు చేసిన మోసాన్ని వివరిస్తూ విస్తృతస్థాయి ప్రచారం తో హోరెత్తించారు. మహిళా సాధికారత తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని మహిళా సంక్షేమానికి చంద్రబాబు ఎప్పుడైనా అగ్ర తాంబూలం ఇస్తారని తెలిపారు. టీడీపీ ప్రకటించిన మ్యానిఫెస్టోలో కుటుంబానికి ఏటా ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు,చదువుకునే పిల్లల కు ఏటా రూ. 15 వేలు,మహిళలకు నెలకు 1500,నిరుద్యోగ యువతకు నెలకు 3 వేలు నిరుద్యోగ భృతి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తో మహిళా సంక్షేమానికి అగ్ర తాంబూలం ఇచ్చారన్నారు. జగన్ రెడ్డి సంపూర్ణ మద్యపాన నిషేధమని హామీ ఇచ్చి అధికారం లోకి వచ్చాక మద్యం ఏరులైపారించి మహిళల మాంగల్యాలతో ఆడుకున్నా రన్నారు. ఎంతమంది పిల్లలు చదువు కుంటే అంతమందికి 15000 అమ్మ ఒడి ఇస్తానని చెప్పి అధికా రంలోకి వచ్చాక కోతలు పెట్టారని విమర్శించారు. జగన్ రెడ్డి క్యాబినెట్ లోని మంత్రులు మహిళలను అసభ్యంగా వీడియో కాల్ చేసి మహిళలను వేధిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఏదో ఒక మూల మహిళల పై వేధింపులు జరుగుతున్నాయని మహిళలను వంచించి అధికారంలోకి వచ్చి హింసిస్తున్న జగన్ రెడ్డిని తరిమికొట్టి మహిళా సంక్షేమ సారధి చంద్రన్నను గెలిపించుకుందామని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళామణులు పాల్గొన్నారు.

# ఆగస్టు 9న విజయవాడలో క్విట్ ఇండియా స్ఫూర్తితో జరిగే మహా శ్రామిక గర్జన సభను జయప్రదం చేయండి

**ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కామ్రేడ్ వెలుగు రాధాకృష్ణమూర్తి పిలుపు..**



పల్నాడు జిల్లా. నరసరావుపేట .జూలై 29( ప్రజా పాలన ప్రతినిధి): ఆగస్టు 9న విజయవాడలో క్విట్ ఇండియా స్ఫూర్తితో జరిగే మహాశ్రామిక గర్జన సభను జయప్రదం చేయాలని ఏ ఐ టి యు సి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కామ్రేడ్ వెలుగు రాధాకృష్ణమూర్తి పిలుపునిచ్చారు. శనివారం పల్నాడు జిల్లా ఏఐటీయుసీ కార్యాలయంలో సిఐటియు పీకేఎస్ మరియు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సదస్సును నిర్వహించడం జరిగింది ఈ సదస్సుకు ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కామ్రేడ్ వెలుగు రాధాకృష్ణమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ క్విట్ ఇండియా స్ఫూర్తితో ఆగస్టు 9వ తేదీన క్విట్ట్ మోడీ సేవ్ ఇండియా నినాదంతో విజయవాడలో శ్రామిక మహా గర్జన సభ జరుగునున్నదని ఈ సభకు కేంద్ర రాష్ట్ర నాయకులు పాల్గొన్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపైన సమర శంఖం పూరించేందుకు ఈ సభ జరుగుతుందని కేంద్రంలో మోడీ అధికారంలో వచ్చినప్పటి నుండి కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావటాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు అంతేకాకుండా ప్రభుత్వ రంగ సంస్థల మొత్తాన్ని తేగన్ అమ్ముతూ ఆదాని అంబానీ లాంటి బహుళ జాతి సంస్థలకు అప్పచెబుతున్నారని ఎల్ఐసి జిఐసి విమానాలు ఓడరేవులు హైవేలు బొగ్గు గనులు అంతరిక్షం మొత్తాన్ని తెగ నమ్ముతున్నారని అదేవిధంగా ఆంధ్ర రాష్ట్రంలో ఒకే ఒక్క భారీ పరిశ్రమమైనటువంటి విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ సాధించుకున్నటువంటి విశాఖ స్టీల్ ప్లాంట్ ని అమ్మడాన్ని కార్మికులందరూ తీవ్రంగా ఖండించాలని ఆయన అన్నారు రానున్న కాలంలో కార్మిక సంఘాలు కలిసికట్టుగా క్విట్ మోడీ సేవ్ ఇండియా నినాదంతో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ ఆగస్టు 9న చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం కోరుతూ ఆగస్టు 4 .5 తేదీలలో పల్నాడు జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో కార్మిక సంఘాలు కలుపుకొని ప్రచారం నిర్వహించడం అదేవిధంగా 7 తేదీన నియోజక వర్గాలలో బైక్ ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందని దీనిలో కార్మిక సంఘాల అందరు పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు ఎఐటియుసి పల్నాడు జిల్లా కన్వీనర్ కాసారాంబాబు మాట్లాడుతూ అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆగస్టు 9వ తేదీన పల్నాడు జిల్లా నుండి విజయవాడకుపెద్ద ఎత్తున కార్మిక వర్గం తరలిరావాలని అన్నారు. ఈ సదస్సుకు ఏఐటీయూసీ నాయకులు వైదన వెంకట్ అధ్యక్షత వహించగా సిఐటియు నాయకులు షేక్ చిలారు స్వాగతం వలికారు ఈ కార్యక్రమంలో పీకేఎస్ జిల్లా నాయకులు కొండలు జిల్లా ఏఐటీయూసీ నాయకులు బూదాల శ్రీనివాసరావు దాసరి వరహాలు, ఉప్పలపాటి రంగయ్య నాగేశ్వరావు జిల్లా కౌలు రైతుల సంఘం అధ్యక్షులు కామినేని రామారావు ఏవైఎఫ్ పట్టణ కార్యదర్శి ఆనందు జగన్ దార్ల సాంబయ్య నాగేశ్వరావు శ్రీధర్ ప్రెస్ జేఏసీ నాయకులు మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణ పై టీడీపీ బూత్ లెవెల్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలి

**నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు**



పల్నాడు జిల్లా .నరసరావుపేట. జూలై 29 (ప్రజా పాలన ప్రతినిధి ): ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో వాలంటీర్ల పాత్ర ఉ ండకూడదని,నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా జాబితా సవరణలో అక్రమాలకు పాల్పడితే జిల్లా కలెక్టర్,పార్టీ కార్యాలయానికి ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయాలని సూచించారు.గ్రామాల్లో అధికార పార్టీ నాయకులు కింది స్థాయి అధికారుల పై ఒత్తిడి తెచ్చి ఓటరు జాబితాలో అవకతవకలకు పాల్పడుతున్నారని,ఇలాంటివి గుర్తించి బీఎల్ఎలు,పార్టీ నాయకులు వెంటనే 9182981134 నంబర్ కి వాట్సాప్ ద్వారా సమాచారాన్ని పంపించాలన్నారు.నరసరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పార్టీ ముఖ్య నాయకులు,క్లస్టర్,బూత్, యూనిట్ ఇంఛార్జీల సమావేశం నిర్వహించారు.'ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో బీఎల్ఎల పాత్ర కీలకం అన్నారు.ప్రతి బిఎల్ఓ ఇందులో పాల్గొని జాబితా సవరణల పై వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలి.పని చేసే ప్రతి ఒక్కరి సేవల్ని గుర్తుంచుకుని వారికి పార్టీలో సముచిత స్థానం ఇస్తాం' అని డా.చదలవాడ అరవింద బాబు పేర్కొన్నారు.

## మహాలక్ష్మి రూరల్ డెవలప్మెంట్ సంస్థ అధ్యక్షురాలు మల్లెల అనిలా కి తియాలోజి యూనివర్సిటి గౌరవ డాక్టరేట్



పల్నాడు జిల్లా .నరసరావుపేట .జూలై 29 (ప్రజాపాలన ప్రతినిధి.): నరసరావుపేట మహాలక్ష్మి రూరల్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక గౌరవ అధ్యక్షురాలు మల్లెల అనిలాకు గౌరవ డాక్టరేట్ సామాజిక సేవారంగంలో తమకంటూ గుర్తింపును పొంది వందలాది మందికి సేవాకర్యక్రమాలు అందించిన మహాలక్ష్మి రూరల్ డెవలప్మెంట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు మల్లెల అనిలా కి హోప్ తియాలోజి యూనివర్సిటి ఆమె సేవాకర్యక్రమాలను గుర్తించి గౌరవ డాక్టరేట్ ను ప్రదానం చేసింది.. హైదరాబాద్ లోని త్యాగరాయ గాన సభ లో జరిగిన గ్రాడియేట్స్ అవార్డుల కార్యక్రమం లో మాజి కేంద్ర మంత్రి,ఐడిసి చేర్మెన్ సముద్రాల వేణుగోపాలా చారి చేతుల మీదుగా ఈ అవార్డ్ అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత అనిలా మాట్లాడుతూ ఈఅవార్డు తీసుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తు నా వంతు ఇంకా నిరుపేదల ప్రజలకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని మరింత బాధ్యతో నిరుపేదలకు నిరాశయులకు ఆకలితో ఉన్న వారికి మానసిక వికలాంగులకు రోడ్ సైడ్ నిర్భాగ్యులకు అనాధలకు వృద్ధులకు సేవలను అందించుటకు నిస్వార్థంగా మరింత కృషి చేస్తానని నాకు గౌరవ డాక్టరేటు రావడానికి సంబంధించిన వారందరికీ ధన్యవాదాలు అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో హచ్.టి.యు ఫౌండర్ డా.ఏ.డేవిడ్ పౌల్, నేషనల్ డైరెక్టర్స్ డా.డి.పాండు ప్రేం కుమార్, డా.ఎం.గుణ సముల్, హైదరాబాద్ అదనపు డిసిపి రామదాస్ తేజావత్, సంఘ సేవకురాలు కాకుమాను జ్యోతి ,రిటైర్డ్ ఏఎస్పి ఇ.ఆనంద్, కే.స్వామి, సిహెచ్.రామకృష్ణ, జే.ఎన్.రాజేందర్, ఎస్ఎస్.సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## పాత ఎడ్లలంక వద్ద వరద ఉధృతికి కొట్టుకుపోయిన రహదారిని పరిశీలించిన కృష్ణా జిల్లా కలెక్టర్ రాజబాబు, ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు



అవనిగడ్డ జులై 29 ప్రజాపాలన ప్రతినిధి: కృష్ణా నదిలో ప్రవహిస్తున్న వరద ఉధృతి వలన అవనిగడ్డ మండలం పాత ఎడ్లలంక గ్రామస్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కృష్ణా జిల్లా కలెక్టర్ పి.రాజబాబు అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణా జిల్లా కలెక్టర్ పి.రాజబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి హామీ ప్రకారం కృష్ణా నదిపై వంతెన నిర్మాణం జరుగుతుందన్నారు. తప్పనిసరిగా ఈ వంతెన నిర్మాణం గురించి చర్చించి పూర్తిస్థాయిలో నిర్మాణం కొరకు కృషి చేస్తాననిఅన్నారు. వరద ఉధృతి తగ్గేవరకు ఎడ్లలంక గ్రామంలో ఉన్నవారికి త్రాగునీరు నిత్యవసరాలు, పడవ సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు. ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ముందస్తుగా తగిన చర్యలు చేపడతామన్నారు. సంబంధిత అధికారులు అందరూ వరద ఉధృతి తగ్గేవరకు ప్రజల యోగక్షేమాల కొరకు పని చేయాలని సూచించారు. అదేవిధంగా త్వరలోనే ఈ వంతెన నిర్మాణం చేపడతామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ తాసిల్దార్ రామకృష్ణ, ఏఎంసీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు ,జడ్పిటిసి చింతలపూడి మాజీ సర్పంచులు నలకుర్తి పృథ్వీరాజ్,సైకం బాబురావు, అవనిగడ్డ మాజీ ఉపసర్పంచ్ గాజుల జయగోపాల్,వైసీపీ యూత్ నాయకులు చింతలపూడి బాల భాస్కర్ రావు,మునిపల్లి వెంకటేశ్వరరావు సైకం నాగరాజు,ఎడ్లలంక గ్రామ కన్వీనర్ నలకుర్తి రమేష్, ఇంచార్జ్ ఎం డి ఓ శైలజ కుమారి,సెక్రెటరీ తోట శ్రీనివాసరావు,అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.




## 'బేబి" టీం కోసం రాబోతున్న మెగాస్టార్.!



యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో ఆనంద్ దేవరకొండ హీరోగా వైష్ణవి చైతన్య హీరోయిన్ గా నటించిన లేటెస్ట్ బ్యూటిఫుల్ లవ్ స్టోరీ చిత్రం "బేబి". మరి దర్శకుడు సాయి రాజేష్ తెరకెక్కించిన ఈ చిత్రం భారీ హిట్ అయ్యి టాలీవుడ్ లో సెన్సేషన్ ని సెట్ చేసింది. అయితే ఈ చిత్ర యూనిట్ ని టాలీవుడ్ లెజెండరీ హీరో మెగాస్టార్ చిరంజీవి సినిమా చూసి చిత్ర దర్శకుడు సాయి రాజేష్ ని నిర్మాత ఎస్ కె ఎన్ ని అభినందించడం జరిగింది.అయితే ఈ హ్యాపీ మూమెంట్ ని అయితే దర్శకుడు పంచుకోగా తన కల నెరవేరింది అని చెప్పుకొచ్చారు. అయితే ఇందులోనే ఈ వేడుకలు గ్రాండ్ గా చేస్తున్నట్టుగా ఓ మెగా ఈవెంట్ ని నిర్వహిస్తాము అని దానికి మెగాస్టార్ గెస్ట్ గా రాబోతున్నారు అని ఇన్ డైరెక్ట్ గానే కన్ఫర్మ్ చేసేసాడు. దీనితో బేబి టీం కోసం మెగాస్టార్ కదిలి వస్తున్నారని చెప్పాలి. అయితే ఈ మెగా ఈవెంట్ కి ఇంకా డేట్ రావాల్సి ఉంది.

# పుష్ప మీటర్ లో మట్కా..?

టాలీవుడ్ లో ఈమధ్య పీరియాడికల్ సినిమాల హవా కొనసాగుతుంది. ప్రస్తుతం కథల కన్నా కొంతకాలం క్రితం జరిగిన కథలు.. అక్కడి పరిస్థితులను చూపి ఆడియన్స్ మెప్పు పొందుతున్నారు. రంగస్థలం, పుష్ప ఇలా అన్ని సినిమాలు ప్రేక్షకాదరణ పొందుతున్నాయి. ఇక లేటెస్ట్ గా మరో క్రేజీ సినిమా ఇదే స్కేల్ లో రాబోతున్నట్టు తెలుస్తుంది. ఇప్పటికే సెట్స్ మీద కొన్ని పీరియాడికల్ సినిమాలు ఉన్నాయి. లేటెస్ట్ గా మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ కూడా మట్కా అంటూ మరో సినిమాతో వస్తున్నాడు. పలాస 1978 సినిమా డైరెక్ట్ చేసిన కరుణ కుమార్ డైరెక్షన్ లో ఈ సినిమా తెరకెక్కుతుంది. ఈ సినిమా విషయంలో మేకర్స్ ప్లానింగ్ ఓ రేంజ్ లో ఉంది. టైటిల్ పోస్టర్ తోనే మట్కా సినిమాపై బజ్ క్రియేట్ చేశారు మేకర్స్. ముఖ్యంగా సినిమా మీద అంచనాలు పెంచేలా పీరియాడికల్ కాన్సెప్ట్ తో ఈ మూవీ వస్తుంది. రంగస్థలం సినిమా తెలుగు వరకే హిట్ అయినా పుష్ప సినిమా పాన్ ఇండియా రేంజ్ లో బ్లాక్ బస్టర్ అయ్యింది. పుష్ప తరహాలోనే ఇప్పుడు ఈ వరుణ్ తేజ్ మట్కా సినిమా వస్తుంది. కరుణ కుమార్ తన ప్రతి సినిమాలో విలేజ్ వాతావరణాన్ని చూపిస్తూ వస్తున్నారు. ఇప్పుడు మట్కాతో మరోసారి తన మార్క్ చూపించాలని చూస్తున్నారు. ఈ సినిమాను వైరా క్రియేషన్స్ బ్యానర్ లో మోహన్ చెరుకూరి, విజయేంద్ర రెడ్డి నిర్మిస్తున్నారు. సినిమాలో హీరోయిన్ గా మీనాక్షి చౌదరిని తీసుకున్నారు. జివి ప్రకాష్ మ్యూజిక్ అందిస్తున్న సినిమా పాన్ ఇండియా రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. విలేజ్ కథలు చెప్పడంలో పట్టు ఉన్న కరుణ కుమార్ ఈసారి అదే తరహాలో మట్కా అంటూ రాబోతున్నాడు. ముఖ్యంగా ఈ సినిమాలో వరుణ్ తేజ్ ఎలా ఉంటాడు..




సినిమా ఎలా ఉండబోతుంది అన్నది తెలియాల్సి ఉంది. వైరా క్రియేషన్స్ బ్యానర్ లో సెకండ్ ప్రాజెక్ట్ గా ఈ సినిమా వస్తుంది. వరుణ్ తేజ్ కెరీర్ లో ఈ సినిమా స్పెషల్ మూవీ అవుతుందని చెప్పొచ్చు.వరుణ్ తేజ్ ప్రస్తుతం ప్రవీణ్ సత్తారు డైరెక్షన్ లో గాండివధారి అర్జున సినిమా చేస్తున్నాడు. యాక్షన్ ఎంటర్టైనర్ గా రాబోతున్న ఈ సినిమా నుంచి రీసెంట్ గా వచ్చిన టీజర్ అంచనాలు పెంచింది. ఈ సినిమా తర్వాత వరుణ్ తేజ్ మట్కాతో పాన్ ఇండియా రేంజ్ లో సందడి చేయాలని చూస్తున్నాడు.

# స్టార్ ఫిల్మ్ మేకర్ కీ ఘోర పరాభవం తప్పలేదు

2016 లో 'ఏ దిల్ హై ముష్కిల్' సినిమా తర్వాత బాలీవుడ్ స్టార్ ఫిల్మ్ మేకర్ కరణ్ జోహార్ సినిమాకు దర్శకత్వం వహించలేదు. ఒకప్పుడు సూపర్ హిట్ సినిమాలను రూపొందించిన కరణ్ జోహార్ పూర్తిగా నిర్మాణంపై దృష్టి పెట్టాడు. నిర్మాతగా స్టార్ ఫిల్మ్ మేకర్ అనే పేరును కూడా దక్కించుకున్నాడు. ఈ మధ్య కాలంలో బడా దర్శకులు సైతం బాక్సాఫీస్ వద్ద బొక్క బోర్లా పడుతున్నారు. ఒకప్పుడు బాక్సాఫీస్ వద్ద వందల కోట్ల వసూళ్లను సునాయాసంగా రాబట్టిన స్టార్ ఫిల్మ్ మేకర్స్ ఇప్పుడు అత్యంత దయనీయ పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి సమయంలో కరణ్ జోహార్ నుండి సినిమా వస్తుండటంతో అందరి దృష్టి 'రాకీ ఔర్ రాణి కి ప్రేమ్ కహానీ' సినిమాపై ఉంది. రణవీర్ సింగ్, ఆలియా భట్



జంటగా నటించిన ఈ సినిమా కి మంచి పబ్లిసిటీ చేశాడు. బాలీవుడ్ స్టార్ ఫిల్మ్ మేకర్ కరణ్ జోహార్ చాలా సంవత్సరాల తర్వాత రూపొందించిన సినిమా అంటూ తెగ ప్రచారం చేయడంతో మంచి ఓపెనింగ్స్ లభించడం ఖాయం అని అంతా అనుకున్నారు. కానీ దారుణమైన ఓపెనింగ్స్ నమోదు అయ్యాయి. సినిమా విడుదల అయిన వెంటనే బాలీవుడ్ లో మేము గొప్ప అంటూ ప్రచారం చేసుకునే సినీ విమర్శకులు.. రివ్యూవర్స్ మూడు నాలుగు అంటూ రేటింగ్స్ ఇచ్చేశారు. కానీ కలెక్షన్స్ ను చూస్తే మాత్రం సినిమా అసలు విషయం ఏంటి అనేది తేలిపోయింది. మరీ ఇలాంటి దారుణమైన ఓపెనింగ్స్ ఉంటాయని ఏ ఒక్కరు ఊహించలేదు. మొదటి రోజు కేవలం రూ.11 కోట్ల వసూళ్ల నమోదు చేసింది. ఈ మధ్య కాలంలో తెలుగు తమిళ సినిమాలు హిందీలో ఇంతకు మించి వసూళు నమోదు చేస్తున్నాయి. అలాంటిది బాలీవుడ్ స్టార్ ఫిల్మ్ మేకర్ గా పేరున్న కరణ్ జోహార్ సినిమా కి కూడా ఘోర పరాభవం బాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద తప్పలేదు. బాలీవుడ్ లో ఈ మధ్య కాలంలో చాలా పెద్ద సినిమాలకు వచ్చిన ఫలితమే రాకీ ఔర్ రాణి కి ప్రేమ కహాని కి వచ్చింది అంటూ మీడియా వర్గాల టాక్.

## విశ్వక్ సేన్ 11 టైటిల్, గ్లింప్స్ కి టైం ఫిక్స్.!

మన టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో మాస్ కా దాస్ విశ్వక్ సేన్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ చిత్రాల్లో దర్శకుడు కృష్ణ చైతన్య తెరకెక్కిస్తున్న చిత్రం కూడా ఒకటి. మరి విశ్వక్ కెరీర్ లో 11వ సినిమాగా దీనిని అనౌన్స్ చేయగా ఇందులో తాను ఓ ఇంట్రెస్టింగ్ పాత్రని అయితే చేస్తున్నాడు. ఇక ఇదిలా ఉండగా ఈ సినిమా నుంచి అయితే మేకర్స్ రీసెంట్ గానే ఇంట్రెస్టింగ్ అప్డేట్ అందించగా ఇప్పుడు ఈ సినిమా టైటిల్ మరియు గ్లింప్స్ లాంచ్ కి అయితే డేట్ అండ్ టైం ని ఇప్పుడు అనౌన్స్ చేశారు. మరి ఈ సినిమా గ్లింప్స్ సహా టైటిల్ లను అయితే ఈ జూలై 31న ఉదయం 10 గంటల 19 నిమిషాలకి రిలీజ్ చేస్తున్నట్టుగా ఫిక్స్ చేశారు. అయితే ఇందులో విశ్వక్ బ్యాక్ లుక్ మంచి కేజ్రీగా ఉందని చెప్పాలి. పూల చొక్కా చెవికి మూడు రింగులుతో పక్కా మాస్ గా ఇందులో కనిపిస్తున్నాడు. మరి ఈ చిత్రానికి ఏ టైటిల్ పెడతారో తెలియాలి అని ఆరోజు వరకు ఆగాల్సిందే. ఇక ఈ చిత్రానికి నాగవంశీ – సాయి సౌజన్య లు నిర్మాణం వహిస్తున్నారు.




## అవైటెడ్ మార్వెల్ సిరీస్ "లోకి 2" రిలీజ్ డేట్ ఫిక్స్.!

గత కరోనా టైం లో ఓటిటి కంటెంట్ కి ఎంత పాపులారిటీ వచ్చిందో అందరికీ తెలిసిందే. అయితే ఇదే సమయంలో ప్రపంచ ప్రఖ్యాత నిర్మాణ మరియు కామిక్ సంస్థ మార్వెల్ స్టూడియోస్ నుంచి కూడా పలు ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ లు స్ట్రీమింగ్ కి వచ్చాయి. మరి ఆ సిరీస్ లలో సెన్సేషనల్ హిట్ అయ్యిన వెబ్ సిరీస్ "లోకి" కూడా ఒకటి. మరి టామ్ హిడ్లస్టన్ మెయిన్ లీడ్ లో నటించిన ఈ సిరీస్ తోనే రాబోయే మార్వెల్ చిత్రాలు అన్నీ ముడిపడి ఉన్నాయని అర్ధం అయ్యింది.ఇక ఈ ఫస్ట్ సీజన్లో పెద్ద హిట్ కావడంతో అంతా ఇక సీజన్ 2 ఎప్పుడు వస్తుందా అని ఆసక్తిగా ఎదురు చూసారు. మరి ఫైనల్ గా అయితే ఈ సిరీస్ రిలీజ్ డేట్ ని ఇప్పుడు మేకర్స్ అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. మరి ఈ సిరీస్ ఈ ఏడాది అక్టోబర్ 6 నుంచి డిస్నీ హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ కానున్నట్టుగా తెలిపారు. మొత్తానికి అయితే లోకి ఫ్యాన్స్ కి ఇదొక గుడ్ న్యూస్ అనే చెప్పాలి.




## మోక్షజ్ఞ సినిమాతో మరో నారా వారసుడి ఎంట్రీ



నందమూరి నటసింహం బాలకృష్ణ వారసుడు మోక్షజ్ఞ ఎంట్రీ కోసం అభిమానులు ఎప్పటినుంచో ఈగర్?గా వెయిట్ చేస్తున్న సంగతి తెలిసిందే. మోక్షజ్ఞ ఎంట్రీపై రోజుకో వార్త నెట్టింట్లో వస్తూనే ఉంటుంది. తాజాగా మరో ఆసక్తి కరమైన వార్త సోషల్?మీడియాలో వైరల్ గా మారింది. మోక్షజ్ఞ సినిమాతో మరో నారా వారసుడు ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు ప్రచారం తెరపైకి వచ్చింది. బోయపాటి శ్రీను దర్శకత్వంలో మోక్షజ్ఞ ఎంట్రీ ఇవ్వనున్నారని ఎప్పటినుంచో ప్రచారం సాగుతోంది. ఈ మధ్యలో మోక్షజ్ఞ స్లిమ్ అండ్ హ్యాండ్సమ్ లుక్ లోకి మారిన పిక్స్? కూడా వైరల్? అయ్యాయి. ఈ లుక్ సినిమా కోసమేనని అభిమానులు అంతా మాట్లాడుకున్నారు. ఇక ఈ సినిమాలో శ్రీలీలను ఫిక్స్ చేశారనే వార్తలు కూడా ఆ మధ్యలో వచ్చాయి. బాలయ్యనే.. మోక్షజ్ఞకు శ్రీలీల అయితేనే సరిజోడి అని సెలెక్ట్ చేశారని అంతా అన్నారు. ఈ క్రమంలోనే ఇప్పుడు మరో నారా వారసుడు కూడా ఈ చిత్రంతో ఎంట్రీ ఇస్తారని చెబుతున్నారు. అతడు మరెవరో ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి మనవడు దేవాన్ష్. నారా బ్రహ్మిణి, నారా లోకేష్‌ల ముద్దుల కుమారుడు దేవాన్ష్.. మోక్షజ్ఞ సినిమాలో నటించనున్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. ఈ సినిమాలో మోక్షజ్ఞ చిన్నప్పటి పాత్రలో దేవాన్ష్ కనిపించనున్నారని టాక్ వినిపిస్తోంది. ఇక ఈ వార్త విన్న నందమూరి అభిమానులు తెగ సంబరపడితున్నారు. సిల్వర్? స్క్రీన్?పై ఒకేసారి ఇద్దరు వారసులు ఎంట్రీ ఇస్తున్నారని తెలియనుండడంతో మురిసిపోతున్నారు. ఇకపోతే నారాబ్రహ్మిణికి సినిమాలు అంటే పెద్దగా ఇష్టం ఉండదని అప్పట్లో అనేవారు. కానీ ఇప్పుడు తమ్ముడి కోసం... కొడుకును సినిమాల్లోకి పంపిస్తోందని తెలుస్తోంది. అయితే వార్తల్లో నిజమెంతో తెలీదు కానీ.. దీనిపై ఓ క్లారిటీ రావాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి ఉండాల్సిందే. కాగా, గతంలో మోక్షజ్ఞ ఎంట్రీపై బాలయ్య స్పందించిన సంగతి తెలిసిందే. అమెరికాలో తానా సభలకు హాజరైన బాలయ్య.. అక్కడ మీడియాతో మోక్షజ్ఞ ఎంట్రీపై మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల తర్వాత మోక్షజ్ఞ ఎంట్రీపై దృష్టి పెట్టనున్నట్లు బాలయ్య స్పష్టత ఇచ్చారు.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్

BUSSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?

మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

మాస్టర్ కీ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే | జై భీమ్ | జై బహుజన | జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.